మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల/నారాయణపేట



## కోయిల్‌సాగర్ 5గేట్లు ఎత్తివేత

**ఉధృతంగా ప్రవహిస్తున్న ఊక చెట్టు వాగు**

**దేవరకద్ర, ఆగస్టు 14 ప్రభాతవార్త:** గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎక్కువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు చేరుతుంది. కోయిల్‌సాగర్ పూర్తిస్థాయి నీటి సామర్థం 2.270 టీఎంసీలు కాగా, 2.2 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఇన్‌ఫ్లో ,అవుట్ ఫ్లో 7500 కూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి వస్తుండడంతో అంతే పరిమాణంలో నీటిని ప్రాజెక్ట్ అధికారులు 5 గేట్లు తెరిచి నీటిని దిగువకు వదిలారు. దీంతో ఊకచెట్టు వాగు ఉదృతంగా ప్రవహిస్తుంది. నిండుగా నీరు వచ్చి చేరడంతో కోయిల్ సాగర్ నిండుకుండను తలపిస్తుంది. రైతులు పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఊక చెట్టు వాగులోకి ఎవరు వెళ్లకూడదని సూచించారు.

## కూలిన రైల్వే అండర్‌పాస్

**పరిశీలించిన కలెక్టర్ విజయేంద్ర బోయి**

బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాలిటెక్నిక్ కళాశాల వెళ్లే రైల్వే అండర్ బ్రిడ్జిలో నీటిమట్టం చేరడం,సైడ్ వాల్స్ కూలడంతో ప్రజల రాకపోకలు అంతరాయం కలిగింది. మున్సిపల్,రైల్వే శాఖ లు నీటిని తొలగించే చర్యలు చేపట్టాయి. గురువారం సంఘటన స్థలాన్ని స్వయంగా కలెక్టర్ సందర్శించారు..సంఘటన స్థలం లో మున్సిపల్,రైల్వే అధికారులతో మాట్లాడారు.. నిలిచిన నీటిని మోటార్ల సహాయంతో ఆదేశించారు. జిల్లా యంత్రాంగం వరద ప్రభావిత ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తూ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తుందని కలెక్టర్ తెలిపారు..కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఉన్నారు.



పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఆర్‌యూబీ వద్ద కమిషనర్‌కు సూచనలు చేస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి



మూసాపేట మండలం పోల్కంపల్లిలోని కప్పెట వాగు, పెద్దమ్మ వాగులో పోలీసుల సహాయక చర్యలు

# వాన.. వరద

- ఉమ్మడి పాలమూరును కుదిపేసిన వర్షం
- కాలనీలన్నీ జలమయం..
- పల్లెలకు నిలిచిన రాకపోకలు
- శేరిపల్లి వద్ద స్తంభించిన ఎన్ హెచ్ 44
- జడ్చర్లలో చేపల వేటకు వెళ్లి యువకుడు గల్లంతు
- కల్వకుర్తిలో 147 మి.మీ.వర్షపాతం

ఉమ్మడి పాలమూరు జిల్లాను వర్షం కుదిపేసింది. బుధవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి జనజీవనం స్తంభించింది. తెల్లవారేసరికి కాలనీలు, రోడ్లన్నీ జలమయమయ్యాయి. చెరువులు అలుగెల్లాయి. ఉమ్మడి జిల్లాలో అత్యధికంగా కల్వకుర్తి , మరికల్ , జడ్చర్ల, మూసాపేట్, గోపాల్ పేటలో వర్షపాతం నమోదయింది. జాతీయ రహదారి 44పై భూత్పూర్ మండల పరిధిలోని శేరిపల్లి వద్ద వర్షపు నీరు చేయడంతో రహదారి స్తంభించింది. జడ్చర్ల ఫ్లైఓవర్ వద్ద నల్లచెరువు మినీ ట్యాంక్ బండ్ చెరువు కట్ట తెగి రోడ్డుపైకి భారీగా వర్షపు నీరు రావడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి, ఎస్పీ జానకి ధరావత్‌తో పాటు జిల్లా అధికారులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. జడ్చర్లలోని దవాఖాన వద్ద వర్షపు నీటిలో చేపలు పట్టేందుకు వెళ్లి ఓ యువకుడు గల్లంతయ్యాడు. నేడు రేపు భారీ వర్షాలు కురువనున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికార యంత్రాంగం సూచించింది.

- మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 14 ప్రభాతవార్త





శేరుపల్లి(బి) వద్ద తెగిన కోమటికుంట చెరువు



సంగంబండ నుంచి విడుదలవుతున్న వరద

## నిండుకుండలా సంగంబండ

**మక్తల్ టౌన్, ఆగస్ట్ 14 ప్రభాతవార్త :** మక్తల్ మండల ప్రజలకు, సంగం బండ రిజర్వాయర్, పెద్ద వాగు కింద వచ్చే గ్రామాల ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిక చేశారు. కర్ణాటక సరిహద్దులో ఇడ్లూరు సమస్తాపురం పరివాహక ప్రాంతాల నుండి నిండుకుండలా వర్షపు నీరు రావడం మన రాష్ట్రంలో అధికముగా వర్షం పడుతుండటం వలన వర్షపు నీరు ఎక్కువగా చేరడంతో సంగం బండ రిజర్వాయర్‌లోకి పూర్తిస్థాయిలో నీరు చేరుతుంది. సంగంబండ రిజర్వాయర్ కింద ఉన్న గ్రామ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మక్తల్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ భాగ్యలక్ష్మి రెడ్డి తెలియజేశారు.

## జలదిగ్బంధంలో జడ్చర్ల

- చేపలవేటకు వెళ్లి యువకుడు మృతి
- సమీక్షించిన కలెక్టర్ విజయేంద్ర బోయి, ఎస్పీ జానకీ

**జడ్చర్ల, ఆగస్టు 14 ప్రభాతవార్త:** జడ్చర్ల జలదిగ్బంధంలో ఉండిపోయింది. బుధవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి కాలనీలన్నీ జలమయమయ్యాయి. జడ్చర్ల పరిధిలోని చెరువులు అలుగులు పారడంతో వర్షపు నీరంతా ఇండ్లలోకి చేరింది. అర్ధరాత్రి భారీ వర్షం పడడంతో 50మంది ప్రయాణికులతో వెళ్తున్న సూపర్ లగ్జరీ ఆర్టీసీ బస్సు ఫ్లై ఓవర్ వద్దకు రాగానే ఆగిపోవడంతో బస్సు నీట మునిగింది. గమనించిన డ్రైవర్ ప్రయణికులను దించడంతో పెను ప్రమాదం తప్పింది. ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన బస్సుకు వద్దకు చేరుకొని ప్రయాణికులు సురక్షితంగా బయటకు తీశారు. మినీ ట్యాంక్ బండ్ చెరువు అలుగు పారడంతో కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ వద్ద భారీగా వర్షపు నీది చేరి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అయింది. కలెక్టర్ విజయేంద్ర బోయి ,ఎస్పీ జానకి ధరావత్, అదనపు ఎస్పి జడ్చర్లకు చేరుకొని స్థానిక సీఐ కమలాకర్ తో కలిసి పరిస్థితిని సమీక్షించారు. వారి వెంట మహబూబ్నగర్ ట్రాఫిక్ సిఐ భగవంతు రెడ్డి , కమిషనర్ లక్ష్మారెడ్డి ఉన్నారు. పద్మావతి కాలనీలో చెరువు అలుగు పారడంతో వర్షపు నీరు కాలనీ రోడ్లపైకి చేరింది. జడ్చర్ల ప్రధాన రహదారి పెద్ద ఎత్తున జామ్ కావడంతో నేతాజీ చౌరస్తాలో ట్రాఫిక్ స్తంభించింది. జడ్చర్ల నియోజకవర్గం పరిధిలోని దుందుభి వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. ఎవరు చేపల వేటకు వెళ్ళొద్దని పిల్లలు వృద్దులు - మిగతా2లో..

## అతలాకుతలం..అస్తవ్యస్థం

**తెగిన కోమటికుంట చెర్వు..శేరుపల్లి వద్ద స్తంభించిన ఎన్‌హెచ్ 44**

**భూత్పూర్‌లో భారీ వర్షపాతం..**

**సమీక్షించిన ఎమ్మెల్యే జీఎంఆర్, డీఐజీ ఎల్ఎస్ చౌహాన్,ఎస్పీ జానకి**

**భూత్పూర్,ఆగస్టు 14,ప్రభాతవార్త :** మండలంలోని దివిటిపల్లికి సమీపంలో శేరుపల్లి శివారులో ఉన్న అమర్‌రాజా కంపెనీ జాతీయ రహదారి సబ్ హైవే తెతెగిపోవడంతో కంపెనీకి చెందిన మినీ బస్సు వరద ప్రవాహంలో కొంతదూరం కొట్టుకుపోయింది. గురువారం తెల్లవారుజామున రెండున్నర గంటలకు తీవ్ర వర్షం కారణంగా భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని రెండోవార్డు శేరుపల్లి(బి) వద్ద ఉన్న కోమటికుంట చెరువు తెగింది. దీంతో ఒక్కసారిగా వర్షం వరదనీరంతా శేరుపల్లిని ముంచెత్తింది. వరదనీరు పక్కనే ఉన్న జాతీయ రహదారి–44పై శ్రీకృష్ణ ఉడిపి వద్ద జాతీయ రహదారి బ్రిడ్జిపై నుంచి మూడడుగుల లోతులో ప్రవహించగా జాతీయ రహదారి స్తంభించింది. వర్షానికి దివిటిపల్లి వద్ద ఉన్న అమర్‌రాజ కంపెనీ రోడ్డు తెగిపోయి –మిగతా4లో..



## మాగనూర్ పెద్దవాగు ఉగ్రరూపం

**మాగనూర్, ఆగస్టు 14 ప్రభాత వార్త:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి మాగనూర్ పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీనికి తోడు ఎగువన ఉన్న సంఘంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఐదు గేట్లు ఎత్తి గురువారం దిగువకు నీరు విడుదల చేయడంతో వాగు ఉగ్రరూపం దాల్చి బ్రిడ్జిల పైనుండి వరద పరవళ్ళు తొక్కడంతో అడవి సత్యారం,కోల్పూర్, గజరం దొడ్డి, మందిపల్లి,వర్కూర్, బైరంపల్లి, తాళంకిరి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వాగు ప్రవాహం తగ్గేవరకు ప్రజలు వాగు దాటే ప్రయత్నం చేయరాదని పోలీసులు, రెవెన్యూ సిబ్బంది హెచ్చరికలు జారీ చేశారు.







# జిల్లాకు రూ.కోటి

- వరద సహాయక చర్యలకు మంజూరు
- వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా సీనియర్ అధికారులకు సెలవులు రద్దు, ఉన్నా వెనక్కి
- సహాయక చర్యలపై కలెక్టర్లు, ఎస్పీలతో మంత్రి పొంగులేటి వీసీ



వీసీలో హాజరైన గద్వాల కలెక్టర్, ఎస్పీ

**మహబూబ్‌నగర్ బ్యూరో, గద్వాల టౌన్,నారాయణపేట ప్రతినిధి,నాగర్‌కర్నూల్ ప్రతినిధి,వనపర్తి ఆగస్టు 14, ప్రభాత వార్త:** రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమైన ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ, మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావుతో కలసి మంత్రి గురువారం నాడు సచివాలయం నుంచి ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ, భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయిలు విడుదల చేశామని అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేయడానికి సిద్దంగా ఉన్నామని తెలిపారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని, అలాగే నిరంతర విద్యుత్ సరఫరా, త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ నర్సింగ్ రావు వివిధ శాఖల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





విసికి హాజరైన నారాయణపేట కలెక్టర్

**నారాయణపేటలో..**

అనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ అందరూ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, అందరు అధికారులు అందుబాటులో ఉండాలని, హెడ్ క్వార్టర్ మెయింటైన్ చేయాలని ఆదేశించారు. రాత్రివేళ పర్యవేక్షించాలని డిఎంహెచ్ఓకు ఆదేశించారు. నీటిపారుదల శాఖ అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. వ్యవసాయ అధికారులు యూరియా అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ వాగుల దగ్గర భారికేడ్లు ఏర్పాటు చేశామని అన్నారు. ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా తగు చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్. శ్రీను, ఎస్‌డిసి రాజేందర్ గౌడ్, జడ్‌పి సిఈఓ శైలేష్ కుమార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**నాగర్‌కర్నూల్‌లో..**

జిల్లాలో ఎక్కడైనా శిథిల భవనాల్లో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. అసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. భారీ వర్షాల సమయంలో ప్రజలు బయటకు రావద్దన్నారు. ముఖ్యంగా జిల్లాలోని సోమశిల పర్యాటక ప్రదేశాల్లో బోటుల ప్రయాణాన్ని నిషేధించాలని కలెక్టర్ ఆదేశించారు.వరద ఎక్కువగా ఉండే నదీ పరహక ప్రాంతాల్లో పోలీసు రెవెన్యూ నీటిపారుదల శాఖల అధికారులు బ్యారి కేడ్లు ఏర్పాటు చేసి ప్రజలను అటువైపు వెళ్ళకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, జిల్లాలో ఎక్కడైనా ప్రసవాలకు ఈ రెండు మూడు రోజుల్లో తేదీల్లో ఉండే గర్భిణీ మహిళల ఆరోగ్య మరియు సంరక్షణ బాధ్యతలను వైద్యారోగ్య శాఖ అధికారులు సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాల అనంతరం జిల్లాలో ఎక్కడ అంటూ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.

**వనపర్తిలో..**

రానున్న మరో మూడు రోజులు వనపర్తి జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉన్నందున ఎలాంటి ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా పకడ్బందీగా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. జిల్లాలోనీ లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ఇళ్లను, శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వనపర్తి జిల్లాలోని ఘనపూర్ మండలంలో 116 మిల్లీ మీటర్లు, పెద్దమందడి 103, కానాయపల్లి గోపాల్పేట్, వనపర్తి మండలాల్లో 98 మిల్లీ మీటర్లు, విలియం కొండ , మీరాస్పల్లి, ఆత్మకూర్, సోలిపూర్, రేవల్లి, మదనాపూర్, పానగల్, అమరచింత, యేదుల మండలాల్లో 60 నుంచి 95 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కాగా మిగిలిన ప్రాంతాల్లో మోస్తారు వర్షాలు కురిసినట్లు తెలిపారు.

## లారీ ఢీ కొట్టిన కారు : వ్యక్తి మృతి

**పెబ్బేరు, ఆగస్టు 14 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలం రంగాపురం గ్రామ సమీపంలో గురువారం తెల్లవారు 4 గంటల 30 నిమిషాలకు గద్వాల నుంచి కొత్తకోటకు యూరియా లోడుతో వెలుతున్న లారీని కర్నూల్ వైపు నుంచి హైదరాబాద్ వెళుతున్న కారు అతివేగం అజాగ్రత్త కారణంగా లారీని ఢీకొట్టడంతో లారీ బోల్తా పడింది. ఈ సంఘటనలో లారీలో ప్రయాణిస్తున్న డ్రైవర్ గద్వాల పట్టణానికి చెందిన మసూద్ తండ్రి మక్బుల్ అతని సోదరుడు మహబూబ్ తలకు బలమైన గాయం తగిలి రక్తస్రావం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడని కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని పెబ్బేరు ఎస్సై యుగంధర్ రెడ్డి తెలియజేశారు.



రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**445 మందికి రేషన్ కార్డులు పంపిణీ**

**మహబూబ్‌ననగర్ బ్యూరో, ఆగస్టు14,ప్రభాతవార్త:** పేదలకు రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని, 16 నెలల్లో మూడు కొత్త ఇంజనీరింగ్ కళాశాలలు పేదల సంక్షేమమే ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్ నగర్ రూరల్ మండలం లోని మాచన్ పల్లి గ్రామంలోని ఎఎంఆర్ గార్డెన్ హాల్ లో కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై 445 మంది లబ్దిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. మహబూబ్ నగర్ మండలంలో 776 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, ఇప్పటికే 442 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం ప్రారంభం కావడం జరిగిందని, రూ.3 కోట్లు ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారుల ఖాతాలో జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ కరుణశ్రీ పాల్గొన్నారు.

**9వంతెనలు..44.10కోట్ల ప్రతిపాదనలు**
వరద కాలువల నిర్మాణానికి రూ.14కోట్లు మంజూరు
జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి 2

**చివరి ఆయకట్టుకు సాగునీరు**
ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
వెల్దండ మండలం రచ్చాపురంలో కాలువ పరిశీలన 4

**నాణ్యమైన భోజనం అందించాలి**
వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి
మొజర్ల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలన 2

## ఎంజెపి రెసిడెన్షియల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

**ఉప్పునుంతల, ఆగస్టు 14 ప్రభాతవార్త :** మండలంలోని వెల్టూరు మహాత్మ జ్యోతి బాపూలే రెసిడెన్షియల్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థినిలకు ప్రాథమిక వైద్యాధికారిణి డా. స్వప్న ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా వైద్య అధికారిణి డా. స్వప్న విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించి సీజనల్ అంటువ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అదేవిధంగా వాన కాలంలో ఎక్కువగా దోమల బారినపడి డెంగ్యూ, మలేరియా, మెదడు వాపు వంటి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, దానికి గాను విద్యార్థులు ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని డా. స్వప్నతోపాటు సూపర్‌వైజర్ ప్రభావతి, హెల్త్ అసిస్టెంట్ జగదీష్, ఎంఎల్‌హెచ్‌పి నవ్య, ఏఎన్ఎం జ్యోతి, పాఠశాల సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.



విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య అధికారిణి డా. స్వప్న

## బిజెపి ఆధ్వర్యంలో హర్‌ఘర్ తిరంగా ర్యాలీ

**శ్రీరంగాపూర్, ఆగస్టు 14 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ నాయుడు ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి వనపర్తి నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ మండల ఇంఛార్జి రాఘవేంద్ర గౌడ్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తి జాతీయ భావాలు, మంచి ఆలోచనలతో మంచి విద్య ద్వారా మంచి ప్రయోజనాలు పొందడం జరుగుతుందని, జాతీయ విద్యా విధానంలో మార్పుల వల్ల నైపుణ్యతతో కూడిన విద్యావ్యవస్థను మోడీ తీసుకురావడం జరిగిందని,విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం మంచిగా చదువుకోవాలని విద్యార్థులకు మార్గదర్శనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు రాములు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి శెట్టి రాజుల శివ, బిజెపి నాయకులు చరణ్, విరాట్, బిజే వైఎం నాయకులు రాజేష్, నరేష్ పాల్గొన్నారు.



హర్‌ఘర్ తిరంగా ర్యాలీ చేస్తున్న దృశ్యం

## ఆర్థిక సహాయం అందజేత

**ఉప్పునుంతల, ఆగస్టు 14 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త బర్లస్వామి అనారోగ్యంతో మృతి చెందడంతో శుక్రవారం బాలస్వామి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా న్యాయవాదిగా పనిచేస్తూ తాను సంపాదించే సంపాదనలో కొంత మేరకు పార్టీకి, గ్రామ ప్రజలకు సహకార అందిస్తానంటూ నాయకులతో, పార్టీ కార్యకర్తలతో మమేకమై తనవంతుగా మృతుని కుటుంబానికి 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కట్ట గోపాల్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మేడమోని శ్రీనివాసులు, సిహెచ్ సుధాకర్, చెంగల్వ కృష్ణయ్య, బింగి పర్వతాలు, సి హెచ్ మల్లయ్య, బొల్లె మల్లయ్య, బొల్లె వెంకయ్య, మేడమోని బాలకృష్ణ, బర్ల బాలస్వామి, చెదురు పల్లి నిరంజన్, గుద్దటి కృష్ణయ్య, నడిగడ్డ యాదగిరి, పాతుకుల కురుమయ్య, ఎస్. శ్రీను, బర్ల మహేష్, ఎం.లింగం తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్సై మొహమ్మద్ మొయిజుద్దీన్‌కు ఐపీఎం అవార్డు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు14,ప్రభాతవార్త:** 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వర్తిస్తున్న ఏఎస్సై మొహమ్మద్ మొయిజుద్దీన్‌కు ఇండియన్ పోలీస్ మెడల్‌ను భారత ప్రభుత్వం ప్రకటించింది. మొహమ్మద్ మొయిజుద్దీన్ 1989లో పోలీస్ కానిస్టేబుల్‌గా నియమితులై, అలంపూర్, తిమ్మాజిపేట్, జడ్చర్ల, పెద్దకొత్తపల్లి, కోస్గి పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించారు. 2012లో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొంది డీసీఆర్‌బీలో 2018లో ఏఎస్సైగా పదోన్నతి పొంది సీసీఎస్‌లో మహబూబ్‌నగర్, హన్వాడ, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, ప్రస్తుతం కోయిలకొండ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. తన విశిష్ట సేవలకు గాను ఇప్పటివరకు 70 కాష్ రివార్డులు, 18 జీఎస్ఈలు, 12 ప్రశంసా పత్రాలు, 1 సేవా పతకం (2013), టీఎస్ ముఖ్యమంత్రి సర్వోన్నత పోలీస్ పతకం (2017), ఉత్తక పోలీస్ పతకం (2019) అందుకున్నారు. ఈ సందర్భంలో జిల్లా ఎస్పీ డి. జానకి, మొహమ్మద్ మొయిజుద్దీన్ ను అభినందిస్తూ, పోలీసు శాఖలో ఆయన చూపిన క్రమశిక్షణ, అంకితభావం, ప్రజా సేవ పట్ల నిబద్ధత ప్రశంసనీయమన్నారు. ఈ పురస్కారం ఆయన కృషికి లభించిన గౌరవం" అని పేర్కొన్నారు.



## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మద్దూర్, ఆగస్టు 14 ప్రభాతవార్త :** నారాయణపేటజిల్లా మద్దూర్ మండలంలోని బూనీడు వాగు, దుప్పటి గట్టు, కొత్తపల్లి వాగు పరిసరాల్లో వరద పరిస్థితులను డిఎస్పి నల్లపు లింగయ్య, మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పి లింగయ్య మాట్లాడుతూ వాగులు, కుంటలు నిండి పొంగిపొర్లుతున్నందున మరియు రోడ్ల పై నీటి ప్రవాహం కొనసాగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ప్రజలు వాగులు, చెరువులు, నదుల దగ్గరికి వెళ్లకుండా, పిల్లలను నీటి ప్రాంతాల వద్ద ఆడనీయకుండా, సెల్ఫీ ఫోటోలు తీసుకోవడానికి, ఈత కొట్టడానికి వెళ్లరాదని తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. అక్కడ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. ఎవరైనా వరద నీటిలో చిక్కుకున్నా, ప్రమాదకర పరిస్థితులు గమనించినా వెంటనే డయల్ 100 నంబర్ లేదా 24..7 పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712670399 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో అనవసరంగా వాహనాలు, పాదచారులు వెళ్లకుండా, అధికారుల సూచనలు పాటించాలని డీఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



వరద ఉధృతిని పరిశీలిస్తున్న డీఎస్పీ

## బిజెపి ఆధ్వర్యంలో హర్ ఘర్ తీరంగా ర్యాలీ

**నారాయణ పేట, ఆగస్టు 14 ప్రభాతవార్త :** నారాయణపేట పట్టణ కేంద్రంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,బండి సంజయ్, డీకే అరుణ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీని స్థానిక అవధూత మఠం నుండి సత్యనారాయణ చౌక్ వరకు పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొనాలని తెలిపారు. ఈ ర్యాలీ దేశ ఐకమత్యాన్ని భారతీయ సంస్కృతి సంప్రదాయాలను తెలియజేస్తుందని దేశంలో అందరూ కలిసికట్టుగా నిర్వహించుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నాగురావు నామాజీ భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సతీ యాదవ్, రతన్ పాన్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందు నామాజీ, జిల్లా మాజీ అధ్యక్షుడు శ్రీనివాసులు పట్టణ అధ్యక్షులు పోశాల్ వినోద్, బిల్డర్ వెంకట్ రాములు, రఘునందన్ గౌడ్, మిర్చి వెంకటయ్య, తెలియజేశారు ఈ ర్యాలీలో బిజెపి కార్యకర్తలు బీజేవైఎం బజరంగ్దళ్ విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

## డిజిటల్ తరగతులు ప్రారంభించిన ఎంఈఓ

**మక్తల్ టౌన్, ఆగస్టు 14 ప్రభాతవార్త :** మక్తల్ పట్టణంలోని స్థానిక ప్రాథమిక పాఠశాల (ఎస్సీ) లో దాతలు టీవీ9 వెంకటేష్, రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడు గోపాల్ సహకారంతో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతులను మండల విద్యాధికారి (ఎంఈఓ) అనిల్ గౌడ్ గురువారం ప్రారంభించారు. ఈ డిజిటల్ క్లాస్‌రూమ్ ప్రారంభోత్సవంలో ఎంఈఓ అనిల్ గౌడ్ మాట్లాడుతూ "ఈ రోజు మనం కేవలం ఒక టెలివి జన్‌ను ప్రారంభించడం లేదు, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తుకు కొత్త మార్గం చూపుతున్నా మన్నారు. డిజిటల్ తరగతులు మన విద్యార్థులకు ప్రపంచాన్ని దగ్గరగా చూసే అవకా శం కల్పిస్తాయని కేవలం పుస్తకాల్లోని పాఠాలకే పరిమితం కాకుండా, వీడియోలు, యానిమేషన్ల ద్వారా కష్టమైన విషయాలను కూడా సులభంగా అర్థం చేసుకోవడానికి ఇది సహాయ పడుతుందని అన్నారు. విద్యార్థులు చురుగ్గా ఆలోచించేలా, సృజనాత్మకంగా నేర్చుకునేలా ఈ డిజిటల్ విద్య తోడ్పడుతుందని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పెద్దలు, దాతలు సహకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. కన్యాకుమారి, ఉపాధ్యాయులు బాలరాజు, వివేకానంద, పుర ప్రముఖులు తిరుపతి, నర్సింలు, మామిళ్ల కిష్టప్ప, నాగరాజు, బోయ వెంకటేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పద్మమ్మ, అంగన్వాడీ టీచర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



డిజిటల్ తరగతులు ప్రారంభించిన దృశ్యం

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 14 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిం చాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అధికారులకు సూచించారు. గురువారం పెద్దమందడి మండలం మోజర్ల గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఆయన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యాభివృద్ధికి పాటుపడిందని ఇందులో భాగంగానే వసతి గృహాల్లో, గురుకులా ల్లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఉద్దేశంతో 40% మెస్ చార్జీలను పెంచి ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కె ట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ జడ్పీటిసి వెంకటస్వామి, మాజీ ఎంపిటిసి సత్యారెడ్డి, సాయిచరణ్ రెడ్డి, తిరుపతిరెడ్డి, బాబూరెడ్డి, వెంకట్రామిరెడ్డి, టైలర్ రవి, గట్టు యాదవ్, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**అంగన్వాడి విద్యార్థులకు అన్నప్రాసన చేసిన ఎమ్మెల్యే...**

పెద్దమందడి మండలం మోజర్ల గ్రామ అంగన్వాడి కేంద్రంలో గురువారం నిర్వహించిన అన్నప్రాసన కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై విద్యార్థులకు అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలను సైతం బలోపేతం చేస్తున్నామని కేంద్రాలకు వచ్చే చిన్నారులకు నాణ్యమైన పూర్వపు విద్యను అందించాలని ఎమ్మెల్యే అంగన్వాడి టీచర్లను ఆదేశించారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు ఎమ్మెల్యే కు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ జడ్పీటిసి వెంకటస్వామి, మాజీ ఎంపిటిసి సత్యారెడ్డి, సాయిచరణ్ రెడ్డి, తిరుపతిరెడ్డి, బాబూరెడ్డి, వెంకట్రామిరెడ్డి, టైలర్ రవి, గట్టు యాదవ్, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



విద్యార్థుల బోజనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి



జడ్చర్ల ఫ్లై ఓవర్ వద్ద వరదను పరిశీలిస్తున్న ఏఎస్పీ, సీఐలు కమలాకర్,భగవంత్ రెడ్డి

## జలదిగ్బంధంలో జడ్చర్ల

(మొదటి పేజీ తరువాయి)

జాగ్రత్తగా ఉండాలని పోలీసు అధికారులు సూచించారు. చెరువులన్నీ జలకలను సంతరించుకున్నాయి. ఇదిలా ఉండగా జడ్చర్ల ప్రభుత్వ దవాఖాన వద్ద భారీ వర్షపు నీటిలో ముగ్గురు యువకులు చేపల వేటకు వెళ్లారు. అందులో జడ్చర్లలోని బోయలకుంటకు చెందిన భాను గల్లంతయ్యాడు. పోలీస్ సిబ్బంది అతని కోసం అన్వేషిస్తున్నారు.

# యూరియా సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**అమరచింత ఆగస్టు 14. ప్రభాతవార్త:** రైతులకు యూరియా సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బంగ్లా లక్ష్మీ మకాంత రెడ్డి అన్నారు. గురువారం అమరచింత మండల కేంద్రంలోని బిజెపి మండల అధ్య క్షురాలు, మంగ లావణ్య స్వగృహంలో ఏర్పాటుచేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న రైతులకు కనీసం యూరియా సరఫరా చేయకుండా రైతులను దగా చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి యూరి యా అంచనా పంపడానికి అవగాహన లేని ప్రభుత్వమని ఆయన అవహేళన చేశారు. అలాగే మక్తల్ నియోజకవర్గం లోని ఏడు మం డలాలలో రైతులు ఉదయం నుంచి యూరియా కోసం పడిగాపులు కాస్తున్న రాష్ట్ర మంత్రివర్యులు, వాకిటి శ్రీహరి మక్తల్ నుండి ఆత్మ కూరు వరకు విహారయాత్ర లాగా ప్రయాణిస్తున్న రైతులు బాధలు పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని గొప్పలు చెప్పిన ఇచ్చిన హామీలను మాత్రం అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని వారు విమర్శించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నిధులతో అమరచింత పట్టణంలోని 13 కోట్ల నిధులతో వాటర్ ట్యాంకులు నిర్మిస్తున్నామని మహబూబ్నగర్ జిల్లా కేంద్రం లో పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ 100 కోట్లతో నవోదయ పాఠశాల మంజూరు చేయించిన ఘనత అరుణమ్మకు దక్కిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ 18 నెలల పాలనలో ఎక్కడ అభివృద్ధి చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో శంకుస్థాపనాలు, ప్రారంభోత్సవాలకు పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ కు సమాచారం ఇవ్వకుండా రాష్ట్ర మంత్రి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా ఫోటో కాల్ పాటించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే వచ్చే స్థానిక ఎన్నికలలో మండలాలతో పాటు మక్తల్ నియోజకవర్గం లోని మూడు మున్సిపాలిటీలలో బిజెపి పార్టీ జెండా ఎగరవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, మెరువరాజు, బిజెపి మండల అధ్యక్షురాలు, మంగ లావణ్య, బిజెపి సీనియర్ నాయకులు క్యామ భాస్కర్. బిజెపి జిల్లా నాయకులు అశోక్ కుమార్, దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి, వినోద్ కుమార్, విజయ్



సమావేశంలో మాట్లాడుతున్న బంగ్లా లక్ష్మీకాంతరెడ్డి

## వరద ఉధృతిని పరిశీలించిన ఎమ్మెల్యే



చెరువు అలుగును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**వనపర్తి రూరల్, ఆగస్టు 14 ప్రభాతవార్త :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్న క్రమంలో గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి చిట్యాలవాగు నల్లచెరువు అలుగులను సందర్శించి పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బారి నుంచి అతి భారీ వర్షాలు కురుస్తుండడంతో వనపర్తిని రెడ్ జోన్ గా పరిగణించారన్నారు. ఈ క్రమంలో ప్రజలు అత్యవసర సమయాలలోనే ప్రయాణాలు చేయాలని, మరో రెండు రోజులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. అత్యవసర సమయాల్లో ఎలాంటి అవసరం ఉన్న తన నెంబర్‌కు కాల్ చేయాలని 9494216666 తెలిపారు. అదేవిధంగా కలెక్టర్ కార్యాలయంలోనూ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని సంప్రదించగలరని ఆయన సూచించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ పొందిన ప్రతి ఒక్కరికీ ఉద్యోగం : జిల్లా కలెక్టర్

**గద్వాల టౌన్ ఆగస్టు 14, ప్రభాతవార్త:** అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంట ర్లలో శిక్షణ పొందిన ప్రతి ఒక్కరికీ ఉద్యోగం లభిస్తుందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాల యంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ప్రవేశాలపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ఐటీఐలను ఆధునిక టెక్నాల జీ హబ్‌లుగా మార్చి యువతకు నైపుణ్య శిక్షణను అందించే అడ్వా న్స్డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీలు) భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు.ఈ సెంటర్లు సాధారణ ఐటీఐలతో పోలిస్తే పూర్తిగా ఆధునిక మౌలిక వసతులతో, ప్రపంచ స్థాయి ల్యాబ్‌లు, ఇండస్ట్రీ 4.0 ప్రమాణాలకు అనుగుణమైన యంత్రాలతో రూపొం దించబడ్డాయని చెప్పారు. జిల్లాలోని మొత్తం 172 సీట్లు 100 శాతం వారం రోజుల్లో అభ్యర్థులను భర్తీ చేయాలని ఆదేశించారు. ప్రతి మండలంలో కనీసం 15 మంది విద్యార్థులను ఏటీసీలో చేర్పించాలని స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో పంచాయతీ సెక్రటరీ లు ప్రజలకు అవగాహన కల్పించి, విద్యార్థులను అడ్మిషన్ చేయిం చాలన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల వివరాలను డి.ఈ.ఓను సమర్పించాలని అన్నారు. పదవ తరగతిలో పాస్ అయిన వారితో పాటు, ఇంటర్‌లో చదువు మానేసిన విద్యార్థులను కూడా ప్రోత్సహించి, వారికి ఏటీసీలో ప్రవేశం కల్పించాలన్నారు.ఐటీఐ పాసైన వారు లేదా ఇప్పటికే ఉన్నత విద్యలో చేరిన వారు కూడా ఏటీసీలో చేరితే,వారికి మరింత మెరుగైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. హాస్టల్‌లో ఉన్న ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ విద్యార్థులు మధ్యాహ్న భోజనం సదుపాయం అందించబడుతుందని తెలిపారు. ఏటీసీలో ప్రవేశ రుసుము ఏదీ లేదని,ఆసక్తి గలవారు వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తుతో పాటు ఎస్.ఎస్.సి/ టిసి సర్టిఫికేట్/ఆధార్ నంబర్ తప్పనిసరిగా సమర్పించాలని అన్నారు. ప్రవేశాలకు సంబంధించిన ఏమైనా సమాచారం కోసం ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్‌ను 7095930577, 8500464782 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. నిపుణులైన ట్రైనర్ల పర్యవేక్షణలో శిక్షణ అందించబడుతుందని, విద్యార్థులు కోర్సు పూర్తిచేసిన వెంటనే టాప్ కంపెనీల్లో ప్లేస్‌మెంట్ లభిస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో శిక్షణ పై పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీ మ్మ నారాయణ,నర్సింగ రావు, డిపిఓ నాగేంద్రం, సహాయ లేబర్ కమిషనర్ మహేష్ కుమార్,జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక,ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ,జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్,ఆర్ అండ్ బి అధికారి ప్రగతి,బిసి సంక్షేమ అధికారి నిశిత,



శిక్షణపై పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సంతోష్

## లైసెన్స్ సర్వే అభ్యర్థులకు 18న శిక్షణ

**మహబూబ్‌నగర్, ఆగస్టు14,ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ జిల్లాలో రెండో విడత లైసెన్సు సర్వే సిస్టం కింద ఎంపికైన 136 మంది అభ్యర్థులకు ఈ నెల 18 నుంచి శిక్షణ కార్యక్రమం జరగనుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ స్టడీ సర్టిఫికెట్లు, సివిల్ సర్జన్ నుంచి పొందిన ఫిటెనెస్ సర్టిఫికెట్లతో మహబూబ్ నగర్ రూరల్ మండలంలోని ధర్మాపురం రైతు వేదిక బిల్డింగ్ కేంద్రానికి ఉదయం 10 గంటలకు చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. శిక్షణా కార్యక్రమం ఆగస్టు 18 నుండి నుండి అక్టోబర్ 22 వరకు (50) రోజులు ఉంటుందని తెలిపారు.

## తీగలచెర్వుకు మరమ్మత్తులు



చెర్వుకు మరమ్మత్తులు చేయిస్తున్న ఎమ్మార్వో ,మున్సిపల్ కమిషనర్

**భూత్పూర్, ఆగస్టు14,ప్రభాతవార్త:** భూత్పూర్ మున్సిపాలిటీలోని తీగలచెర్వు భారీ వర్షం వరద కారణంగా చెర్వు కట్ట తెగే ప్రమాదానికి చేరుకోవడంతో విషయం తెల్సుకున్న తహసిల్దార్ కిషన్‌నాయక్,మున్సిపల్ చైర్మన్ నూరుల్ నజీబ్ హుటాహుటిన చెర్వు వద్దకు వెళ్లి ఇంజనీర్ అధికారులతో సంప్రదించి తాత్కాలిక మరమ్మత్తు పనులు చేపట్టారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ సూపరింటెండెంట్ నర్సింహులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అలుగు పారుతున్న చెరువులు,పొంగి పొర్లిన వంకలు

**నీట మునిగిన పంటలు .. భద్రత చర్యలు చేపట్టిన అధికార యంత్రాంగం..**

**బిజినేపల్లి,ఆగస్టు 14 ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో మండలంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో మండల ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పొంగి పొర్లిన వాగులు, వంకలతో ప్రధాన రహదారులు జలమయంగా మారాయి.ప్రధాన రహదారులు దెబ్బతిని గుంటలుగా మారాయి.గ్రామీణ రహదారులు చిత్తడిగా మారాయి. బుధవారం రాత్రి నుండి తెల్లవారుజాము దాకా ఎడతెరిపి లేని వర్షం కురుస్తుండడంతో జనజీవనం అస్తవ్యస్తమైంది.మండలంలోని పాలెం పెంటోని చెరువు, ఖానాపూర్ పెద్ద చెరువు నంది వడ్డెమాన్ భీమ సముద్రం అలుగులు పారాయి. లట్టుపల్లి పరిధిలోని బొరుసుగడ్డ తండాకు వెళ్లే రహదారి నీట మునిగి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలోకి వర్షపు నీరు చేరి ఇబ్బందులు తలెత్తాయి, కారుకొండ గ్రామానికి వెళ్లే రహదారి నీట మునిగి రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షాలతో పత్తి వరి పంటలు నీట మునిగి రైతన్నకు తీవ్ర నష్టం వాటిల్లింది. తహసీల్దార్ మునిరుద్దీన్, ఎస్ఐ కే శ్రీనివాస్, ఎంపీడీవో కథలప్ప ప్రత్యేక చర్యలు చేపట్టి ఎక్కడ సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షించారు.



బిజినపల్లి శివారులో నీట మునిగిన పంట పొలాలు

## జాతీయ ఆర్థిక అవగాహన దినోత్సవ కార్యక్రమం

**ఊట్కూర్,ఆగస్టు14 ప్రభాతవార్త:** ఆర్‌బిఐ సౌజన్యంతో వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఊట్కూర్ ఆర్థిక అవగాహన కేంద్రం, ఊట్కూర్ ఎస్‌బిఐ బ్రాంచ్‌లో మహిళా సంఘం సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగాకౌన్సిలర్ ఎస్.కె.చంద్ సుల్తానా,ఎంపీడీవో ధనుంజయగౌడ్ మహిళలకు పొదుపు, ఆర్థిక లావాదేవీల ప్రాముఖ్యతపై వివరించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పి.ఎం.జె.డి వై, పి.ఎం.జె.జె.బి.వై, పి.ఎం ఎస్.బి.వై, ఏ.పీ.వై సుకన్య సమృద్ధి ఖాతా ప్రయోజనాలను వివరించారు.

## 9వంతెనలు..44.10కోట్ల ప్రతిపాదనలు

**- వరద కాలువల నిర్మాణానికి రూ.14కోట్లు మంజూరు**

**- ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి**

**జడ్చర్ల, ఆగస్టు 14, ప్రభాతవార్త:** భారీ వర్షాలు కురుస్తున్న ఈ తరుణంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కోరారు. జడ్చర్ల పట్టణంలో వరద నీటి కాల్వల నిర్మాణానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తయిందని, వచ్చే ఏడాది లోపుగా ఈ కాల్వల నిర్మాణం కూడా పూర్తి చేసి రోడ్లపై వర్షపు నీరు నిలవకుండా చూస్తామని చెప్పారు. నియోజకవర్గంలో వర్షా కాలంలో వాగులు ప్రమాదకరంగా ప్రవహించే తొమ్మిది ప్రాంతాల్లో వంతెనల నిర్మాణాన్ని కూడా వచ్చే ఏడాదిలో పూర్తి చేయిస్తామని తెలిపారు.జడ్చర్ల నియోజకవర్గ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తూ జన జీవనం అస్తవ్యస్తమోతున్న నేపథ్యంలో గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అనిరుధ్ రెడ్డి ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటుగా వాన నీటి కష్టాల నుంచి ప్రజలను రక్షించడానికి తీసుకుంటున్న చర్యలను గురించి వివరించారు. భారీ వర్షాలు మరో రెండు, మూడు రోజులు కొనసాగనున్న పరిస్థితుల్లో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూసుకోవడానికి విద్యుత్, పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక శాఖల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. వరద నీటి కాల్వలు (స్టామ్ వాటర్ డ్రైన్స్) నిర్మాణానికి టియుఎఫ్ ఐడిసి ద్వారా రూ.14కోట్లు మంజూరు చేసిన విషయాన్ని అనిరుధ్‌రెడ్డి ప్రస్తావిస్తూ దీనికి సంబంధించిన టెండర్ల ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. ఈ నెలాఖరులోపుగా వీటి నిర్మాణానికి శంఖుస్థాపన చేసి నిర్మాణ పనులను ప్రారంభిస్తామని తెలిపారు. మొత్తం తొమ్మిది చోట్ల వాగులపై వంతెనలు నిర్మించాలని గుర్తించామన్నారు. మొత్తం తొమ్మిది వంతెనల కోసం రూ.44.10 కోట్లు మంజూరు చేయాల్సిందిగా ప్రతిపాదించామని అనిరుధ్ రెడ్డి తెలిపారు. కాగా భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులకు తాత్కాలిక, శాశ్విత మరమ్మతులు ప్రతిపాదనలు కూడా సిద్ధం చేయాలని ఆదేశించారు.

## వరదను పరిశీలించిన నాయకులు, అధికారులు



వరదను పరిశీలిస్తున్న అధికారులు

**దేవరకద్ర,ఆగస్టు 14 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల పరిధిలోని వెంకటగిరి వెంకంపల్లి మధ్యలో రైల్వే ట్రాక్ కింద వస్తున్న వరదను మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, మండల అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా భారీ వర్షాల నేపథ్యంలో రైల్వే ట్రాక్ కింద వస్తున్న వరదని పరిశీలించి, రైల్వే కాంట్రాక్టర్‌తో మాట్లాడి అక్కడికి పైపులు తెప్పించి జెసిబి సహాయంతో మరమ్మత్తులు చేయించారు. అక్కడే ఉండి వేగంగా పనులను పూర్తి చేపించిన కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, తాహసిల్దార్ సుందర్ రాజ్ , ఎంపీడీవో శివప్రసాద్, పంచాయతీ కార్యదర్శి అశోక్, అధికార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో అభివృద్ధికి పాత్రికేయులు తమ వంతు సహకారం అందజేయాలి

■వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



పాత్రికేయుల భవనం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మెగా రెడ్డి

**ఖిల్లాఘనపురం ఆగస్టు 14, ప్రభాతవార్త:** గ్రామాలలో చేపట్టే అభివృద్ధి పనులకు పాత్రికేయులు తమ వంతు సహకారం అందజేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో పాత్రికేయుల నూతన భవనాన్ని ఆయన టెంకాయ కొట్టి ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత్రికేయులు అందరు కలిసిమెలిసి ఉండాలని రాజకీయ నాయకులు పాత్రికేయుల మధ్యన సాధారణంగా చిన్నపాటి పొరపాటు జరుగుతుంటాయని వాటిని మనసులో పెట్టుకొని వార్తా సేకరణలో అభివృద్ధికి అడ్డుపడద్దని సూచించారు. పాత్రికేయులకు భవనం పై నూతన భవనం నిర్మించడానికి అదే విధంగా కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తానని అంచనాలు తయారు చేసి పంపాలని పీఆర్‌ఏఈ రమేష్ నాయుడుకి సూచించారు. పాత్రికేయులకు ఇళ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇళ్లలు కూడా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, ఉపాధ్యక్షులురాజు, ప్రకాష్, సాయి చరణ్, మునగాళ్ల బాబు, విజయ్ కుమార్, తహసిల్దార్ సుగుణ, ఎస్సై నరేష్, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకావిష్కరణ చేయనున్న ఎమ్మెల్సీ

**వనపర్తి, ఆగస్టు 14 ప్రభాతవార్త:** ఆగస్టు 15వ తేదీన వనపర్తి జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ పతాకావిష్కరణ చేయనున్న ఎమ్మెల్సీ, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి వనపర్తి జిల్లా ఐడిఓసి ఆవరణలో ఆగస్టు 15వ తేదీన నిర్వహించనున్న 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి హాజరు కానున్నారు. ఉదయం 9:30 గంటలకు ముఖ్యఅతిథి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ఆయన వివరించనున్నారు.

## బిజెపి జిల్లా నూతన కమిటీ ఎంపిక

**వనపర్తి రూరల్, ఆగస్టు 14 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు ఆదేశం మేరకు బిజెపి జిల్లా నూతన కమిటీ కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు డి. నారాయణ ప్రకటించారు. గురువారం బిజెపి జిల్లా కార్యాలయంలో ప్రకటించిన నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా బాశెట్టి శ్రీనివాసులు,శ్రీమతి పద్మమ్మ, కే.శివారెడ్డి, గొర్ల బాబురావు, రాఘవేందర్ గౌడ్, మొరార్జీ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శులుగా పి.శ్రీనివాస్ గౌడ్, పెద్దిరాజు, శ్రీమతి వారణాసి కల్పన, కార్యదర్శులుగా సురేందర్‌యాదవ్, రామ్‌రెడ్డి, కావలి తిరుపతయ్య, కాటముని కృష్ణ గౌడ్, గుంటి మణి వర్ధన్‌సాగర్,సరోజ, కోశాధికారిగా బండారు కుమారస్వామి, కార్యాలయ కార్యదర్శులుగా ఆగపోవుకుమార్, మీడియా కన్వీనర్‌గా గజరాజుల తిరుమలేష్, సోషల్ మీడియా ఇన్చార్జిగా ఆనంద్ కుమార్, ఐటి ఇన్చార్జిగా జి ఆంజనేయులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ, స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ మెంటేపల్లి పురుషోత్తంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

**మద్దూర్,ఆగస్టు 14 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని నిర్జింత గ్రామానికి చెందిన చింతకింది ఆంజనేయులు గౌడ్ భార్య శ్రీలతకు రూ.లక్ష 50 వేల చెక్కును కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి స్వగృహంలో చెక్కు పంపిణీ చేశారు. నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్న ఆంజనేయులు గౌడ్‌కు చికిత్స నిమిత్తం ఈ చెక్కు పంపించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిర్జింత విజయకుమార్ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై బెల్టు వితరణ

**వీపనగండ్ల ఆగస్టు 14. ప్రభాతవార్త:** మండలంలోని కల్వరాల్ల గ్రామ ప్రాథమిక పాఠశాలకు 7000 రూపాయల విలువ గల టై బెల్టు లను విద్యార్థులకు బత్తుల విజయ్ కుమార్ ఫిజికల్ సైన్స్ మరియు బత్తులరమేష్ ఉపాధ్యాయులు కలిసి వారి తల్లిదండ్రులు అయినా భక్తుల రామ చంద్రమ్మ భక్తుల శివన్న పేరుతో 65 మంది విద్యార్థులకు ఇచ్చినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చుక్క శేఖర్ తెలిపారు. గురువారం నాడు ఆయన విద్యార్థులకు అందజేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి నరసింహ కల్వరాల్ల జడ్.పి.హెచ్.ఎస్ హెచ్‌ఎం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని పాఠశాలలు నిరాదరణ కు గురవుతున్నాయని అటువంటి పాఠశాలలకు ప్రోత్సాహం దాతలు ఇచ్చి ప్రభుత్వ పాఠశాలల విద్య బలోపేతానికి కృషి చేయాలని ఆయన దాతలను కోరారు. ఈ సహకారం అందించినటువంటి వారికి వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో వీపనగండ్ల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ భాను ప్రకాష్ ఉపాధ్యాయులు ఎల్ శ్రీలత డిపూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కలెక్టర్‌కు వినతి

**నారాయణ పేట, 14 ప్రభాతవార్త :** నారాయణపేటలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు శివాజీ విగ్రహం కోసం వినతిపత్రం అందచేత ఈ సందర్భంగా చత్రపతి శివాజీ కమిటీ సభ్యులు మాట్లాడుతూ చత్రపతి శివాజీ నడయాడిన భూమి కాబట్టి ఈ ప్రాంతంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటు ఆవశ్యకత ఎంతో అవసరం ఉందని అందుకుగాను సింగారం చౌరస్తాలో వెయ్యి గజాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరుతూ శివాజీ విగ్రహ ప్రతిష్టాపన సమితి నారాయణపేట శాఖ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ లోకపల్లి సంస్థానానికి 1667 లో వచ్చారని ఇక్కడి నుంచి గోల్కొండ వెళ్లేందుకు నారాయణపేట కోటకొండ కోయిలకొండ మీదుగా వెళ్లారని ఇక్కడిచరిత్ర చెబుతుందన్నారు. విగ్రహ ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలని వినతిలో పేర్కొన్నారు. విగ్రహ ఏర్పాటుకు స్థానిక ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి సైతం కృషి చేయాలని కోరారు వినతి పత్రం ఇచ్చిన వారిలో కురుమన్న, కన్న,శివ కుమార్, మహేష్ , శ్రావణ్, నరసింహ, పళ్ళ రఘు, చక్రి, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## దామరగిద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమగ్ర ఆరోగ్య శిబిరం

**దామరగిద్ద, ఆగస్టు 14 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ ముక్తా భారత్ కార్యక్రమంలో భాగంగా ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగినది ఈ క్యాంపులో మొత్తము 171 మంది మంది పేషంట్లకు స్క్రీనింగ్ చేయడం జరిగింది. ఈ స్క్రీనింగ్ లో మొత్తము 134 మందికి ఎక్స్రే తీయడం జరిగింది దాన్లో 21 మంది పేషెంట్లు పాజిటివ్గా గుర్తించబడినారు. హెచ్‌బిఎస్ ఏజీ, ఆర్‌బిఎస్,హెచ్‌ఐవి, బీపీ ,వీడిఆర్‌ఎల్ టెస్టులను చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఐశ్వర్య కనిగిరి,డా. షీలా హరిచందన రెడ్డి, డా. సూర్య భరత్ సింహారెడ్డి,డా.అమీర్ సోహెల్. సిహెచ్‌ఓ నారాయణ, సూపర్వైజర్ కిష్టమ్మ, శ్రీనివాసరెడ్డి ల్యాబ్ టెక్నీషియన్, స్టాఫ్ నర్స్ నర్మదా,ఎల్లమ్మ, టీబీ సిబ్బంది కృష్ణవేణి, శ్రీధర్, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## టీఎల్‌ఎం మేళాను జయప్రదం చేయాలి

**లింగాల, ఆగస్టు 14 ప్రభాతవార్త:** ఈ నెల 20 వ తారీఖున నిర్వహించే టీఎల్‌ఎం మేళాను జయప్రదం చేయాలని మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ ప్రధానోపాధ్యాయులను కోరారు. గురువారం లింగాల మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు. ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు వివిధ సబ్జెక్టులో మేళాలను ప్రదర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఎంఆర్సి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్ట్ అప్రజాస్వామికం

**వెల్దండ, ఆగస్టు 14 ప్రభాతవార్త:** వెల్దండ గ్రామ ప్రజలకు, రైతులకు మద్దతు తెలిపిన సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం విడ్డూరమని సీనియర్స్ స్వేరోనాయకులు దుబ్బ నాగేష్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోగురువారం దుబ్బ నాగేష్‌తో కలిసి జంగిలినిరంజన్ మాట్లాడుతూ మా భూమి మాకు కావాలని హైదరాబాదు వరకు పాదయాత్ర చేస్తూ ముఖ్యమంత్రికి తమ గోడును చెప్పుకోవడానికి వస్తున్న పోడు రైతులకు అండగా ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను అరెస్టు చేయడం ఏమాత్రం తగదని, అరెస్టు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్,చలిచీమల నిరంజన్, శ్రీను, సత్యం, వెంకటయ్య, సంజీవ్, జగన్ తదితరులు ఉన్నారు.

# గురుకులాలకు శాశ్వత భవనాలు నిర్మించాలి

బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్‌గౌడ్



కలెక్టర్ ఆదర్శ్ సురభికి వినతిపత్రం అందజేస్తున్న రాచాల

**వనపర్తి, ఆగస్టు14 ప్రభాతవార్త:** నాగవరం రేకుల షెడ్డులో నడుస్తున్న బీసీ గురుకుల పాఠశాలను విద్యార్థుల సౌకర్యార్థం వైటిసి బిల్డింగులోకి మార్చాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డా. రాచాల యుగంధర్‌గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం వనపర్తి జిల్లా నాగవరంలోని మహాత్మా జ్యోతిభా పూలే బీసీ గురుకుల పాఠశాలను సందర్శించి అక్కడి వసతులను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. కడుకుంట్ల బీసీ గురుకుల పాఠశాలను ఇక్కడ నిర్వహిస్తున్నారని, ఈ పాఠశాలలో 465 మందివిద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, విద్యా బోధన, భోజనం అన్నీ బాగానే ఉన్నాయని, కానీ వసతి మాత్రం చాలా దారుణంగా ఉందని, బందరుదొడ్డిని తలపిస్తుందన్నారు. గత ప్రభుత్వం గురుకులాలను అట్టహాసంగా ఏర్పాటు చేసి, పక్కా భవనాలను నిర్మించడంలో నిర్లక్ష్యం చేసిందన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినతర్వాత విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థులకు మెస్ ఛార్జీలు, కాస్మొటిక్ ఛార్జీలు పెంచడమే గాక, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టీచర్లను కూడా భర్తీ చేసిందన్నారు. గురుకులాకు పక్క భవనాలు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, దీనిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి శాశ్వత భవనాలు నిర్మించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ విద్యార్థులకు తగిన వసతి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇక్కడి పాఠశాలను వేరే చోటికి మార్చాలని స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డికి రాఛాల ఫోన్ చేసి మాట్లాడారు.. స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా వేరే చోటికి తరలించేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అద్యక్షులు అంజన్న యాదవ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, శ్రీరంగాపూర్ మండలప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, మ్యాదరి రాజు,యశ్వంత్,బాలరాజు,విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిని బలోపేతం చేయాలి

■రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీకాంత్‌రెడ్డి



మాట్లాడుతున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీకాంత్ రెడ్డి

**ఆత్మకూర్ ఆగస్టు 14, ప్రభాతవార్త :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామస్థాయిలో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతు పలికి దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీ మకాంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా గురువారం రోజు ఆత్మకూరు మండలంలోని పిన్నించర్ల గ్రామంలో ఇంటింటికి తిరిగి ఆయన ప్రచారం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బిజెపి ఆధ్వర్యంలో కొనసాగుతున్న కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని దేశ ఆర్థిక వ్యవస్థను తీస్థితి కార్యక్రమంలోభాగంగానే హర్గర్ స్థిరంగా కార్యక్రమాన్ని చేపట్టినట్లుగా ఆయన తెలిపారు. కులమతాలకు అతీతంగా ఆపరేషన్ సిందూర్ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం చేసి బిజెపికి మద్దతు పలికేందుకు కార్యకర్తలు సన్నద్ధం కావాలని ఆయన సూచించారు.కేంద్ర ప్రభుత్వం నిధులు పెద్ద ఎత్తున తెలంగాణ ప్రాంతానికి కేటాయించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తమ నిధులుగా చెప్పుకుంటూ రసాభివృద్ధికి ఏమాత్రం దోహద పడకుండా కేంద్రంపై నిపంనిట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తుందనిఆయన తీవ్ర స్థాయిలో ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల బిజెపి అధ్యక్షులు అశోక్ గోపాల్ యాదవ్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్ స్థానిక బిజెపి నాయకులుఎల్లన్న, విష్ణువర్ధన్‌రెడ్డి, మహేష్,నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో విద్యార్థులు

**బిజినేపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త:** శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు పాలెం శ్రీ గాయత్రి హైస్కూల్‌లో గురువారం ముందస్తుగా ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో భాగంగా చిన్నారి విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.చిన్నారులు కృష్ణుడు, గొల్లబామ, రుక్మిణి, రాధ వేశాలలో నృత్యాలు చేస్తూ పలువురిని ఆకట్టుకున్నారు.ఉట్టికొట్టి సంబురాలను జరుపుకున్నారు. రాధా కృష్ణుల జీవిత చరిత్రను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. వెన్నకుండలతో బాల బాలికల హడావుడి ముచ్చటగొలిపింది.పిల్లనగ్రోవితో చిన్నారులు ఆటాపాటలు అందరినీ అలరించాయి.కార్యక్రమంలో ప్రిన్సిపల్ రఫీ అహ్మద్, స్వాతి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**ఆత్మకూర్ ఆగస్టు14,ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని శ్రీవాణి పాఠశాలలో గురువారం రోజు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగకు ఒకరోజు ముందుగానే శ్రీవాణి పాఠశాలలో కృష్ణాష్టమి పండుగను పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులకు సంస్కృతిక సాంప్రదాయాలను నేర్పే కార్యక్రమంలో భాగంగా ముందస్తుగా ఒక రోజు వేడుకలు జరుపుకున్నట్లుగా పాఠశాల ప్రిన్సిపల్ గంగాధర్ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారి బాలబాలికలు ప్రత్యేక వేషధారణలతో కోలాటం ఆడుతూ జన్మాష్టమి వేడుకలు జరుపుకోవాలని అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి ఉట్టికొట్టే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.పాఠశాల కరస్పాండెంట్ లతాదేవి ప్రిన్సిపల్ గంగాధర్ పాఠశాల ఉపాధ్యాయ బృందం పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



శ్రీవాణి పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం



కృష్ణుడు, రాధా,గోపిక వేషధారణలో చిన్నారులు

**దేవరకద్ర, ఆగస్టు 14 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం డోకుర్ సమీపంలోని తపోవన్ హైస్కూల్లో శ్రీకృష్ణ జన్మష్టమిని పురస్కరించుకొని ముందస్తుగా నిర్వహించిన గోకులాష్టమి వేడుకల్లో చిన్నారులు కృష్ణా,రాధా, గోపిక వేషధారణలతో అలరించారు. అనంతరం విద్యార్థులు పాలఉట్టిని కొట్టి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ వర్కటి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ద్వారా విద్యార్థులకు, పండుగలు భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు తెలుస్తాయి అన్నారు. హిందూ ఇతిహాసాలలో శ్రీ మహావిష్ణువు ఎనిమిదవ అవతారం శ్రీకృష్ణుడి జన్మదినం. కృష్ణ జన్మాష్టమిని కృష్ణాష్టమి,గోకులాష్టమి, అష్టమిరోహిణి అని పిలుస్తారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రయ్య, నరసింహులు,రవి,శ్రీనివాసులు,ఇక్బాల్‌పాషా, తిరుపతయ్య, కురుమూర్తి,నాగరాజు, అనురాధ,ఉమా, సబిహ బేగం,పావని, అనిత, భవాని, స్వప్న, శిరీష, కరిష్మా, మౌనిక,లతా, గౌతమి ,సరిత, తదితరులు పాల్గొన్నారు.

## వార్డులలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్

**మద్దూర్, ఆగస్టు14 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూరు మున్సిపాలిటీలో పలు వార్డుల్లో గురువారం ఉదయం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ భారీ వర్షాల కారణంగా వార్డులను కాలినడకతోని తిరుగుతూ పరిశీలించారు మురికి కుంతలు మురికి కాలువలను చెత్తచెదారాన్ని వెంటనే తొలగించాలని సిబ్బందికి తెలియజేశారు. డ్రైనేజీల్లో ఎక్కడ చెత్త లేకుండా చూసుకోవాలని సిబ్బందికి ప్రత్యేకించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది బీములు, గ్రామస్తులు బజారి మల్లికార్జున్, జంగం బాబు, రహీం, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఊరంచుతాండలో ప్రభుత్వ పాఠశాల భవన ప్రారంభం

**నవాబుపేట, ఆగస్టు14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఊరంచుతాండ గ్రామ ప్రభుత్వ పాఠశాల భవనాన్ని మండల అధికారులు ఎంఈఓ నాగ్య నాయక్, ఎంపీడీవో జయరాం నాయక్, మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుశ్యంత్ రెడ్డి, మండల నాయకుల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని వసతులతో పాటు మంచి నాణ్యమైన విద్యను ప్రభుత్వ పాఠశాలల్లో అందించేలా ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని విద్యపైదృష్టి పెట్టి స్కూల్ భవనాలకు కావలసిన నిధులను ప్రభుత్వం సకాలంలో మంజూరు చేస్తుందని విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చదివి మంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఈ సందర్భంగా మాజీ డిసిసి అధికారి ప్రతినిధి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులతో పాటు మండల నాయకులు గ్రామ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాంబు స్క్వాడ్ తనిఖీలు

**నారాయణ పేట, ఆగష్టు 14 ప్రభాతవార్త:** నారాయణ పేట జిల్లా కేంద్రంలో స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా బాంబ్ నిర్వీర్య పోలీస్ బృందం, పోలీస్ జాగిలాలతో పోలీస్ పరేడ్ గ్రౌండ్, జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో, జిల్లా కోర్టు, విఐపి గెస్ట్ హౌస్, జనసామర్థ్యం గల ప్రదేశాలలో, ప్రధాన చౌరస్తాలో తనిఖీలు నిర్వహించడం జరిగింది.జిల్లాలో ఎక్కడైనాఅనుమానాస్పద వస్తువులు, బ్యాగులు, సంచులు, వాహనాలు ఏమైనా ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన బీజేపీకి బుద్ధి చెబుదాం..

-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి -అంబేద్కర్ విగ్రహం ఎదుట కొవ్వొత్తులతో నిరసన



నిరసన ర్యాలీలో మాట్లాడుతున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, ఆగస్టు 14 ప్రభాతవార్త:** రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన బీజేపీకు తగిన బుద్ధి చెబుదామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఏఐసీసీ పిలుపు మేరకు గురువారం కల్వకుర్తి పట్టణంలోని క్యాంపు కార్యాలయం నుంచి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మహబూబ్‌నగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీజేపీ ఎన్నికల సంఘంతో కుమ్మక్కై ఎన్నికల్లో ఓట్ చోరీకు పాల్పడిందని విమర్శించారు. ఓట్ చోరీను ప్రశ్నిస్తే ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దొడిదారిన కేంద్రంలోఅధికారం చేపట్టిన బీజేపీని రానున్న రోజుల్లో ప్రజలు గద్దె దించడం ఖాయమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మాజీ సభ్యుడు ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి, వెల్దండ మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్ కుమార్, యెన్నం భూపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ హరిదాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్‌రెడ్డి,పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మసూద్, రమాకాంత్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ రేష్మబేగం, మాజీ కౌన్సిలర్లు షేక్ ఏజాస్,గోరటి శ్రీనివాసులు, రవీందర్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, పుస్తకాల రాహుల్, చంద్రకాంత్‌రెడ్డి, విక్కి, జమ్ముల శ్రీకాంత్, సోఫీ, దున్న భాస్కర్, విజయ్ భాస్కర్, రెహానాబేగం, ముక్తాధర్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్, టై, బెల్టుల అందజేత

**చిన్నచింతకుంట, ఆగస్టు 14 ప్రభాతవార్త :** మండలంలోని లాల్‌కోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ టై బెల్టు లను ఎంఈఓ మురళీకృష్ణ చేతుల మీదుగా అందజేశారు గురువారం కజిన్స్ ఫర్ నీడి దేవరకద్ర టీం, పాఠశాల ఉపాధ్యాయులు పద్మలక్ష్మి, సూర్యకళ, పద్మలత, కుమారస్వామి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా స్పోర్ట్స్ యూనిఫామ్ వనపర్తి జిల్లా అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారి ఎస్.అంజనేయులు ఉచితంగా టై బెల్టు ఐడి కార్డులను అందజేశారు విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ టై బెల్టు ఐడెంటి కార్డులు అందజేసిన దాతలకు ఎంఈఓ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.కుమారస్వామి, సిఆర్‌పి విజయసింహ, రాజశేఖర్ రావు, చైర్మన్ మాధవి, పాఠశాల ఉపాధ్యాయ బృందం సూర్య కళ, పద్మ, లక్ష్మి, కజిన్స్ ఫర్ నీడి గ్రూప్ సభ్యులు,అంగన్వాడి టీచర్ మతీనా, గ్రామస్తులు వెంకట రాములు, వెంకటేష్ లు పాల్గొన్నారు.


IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE CUM METROPOLITAN MAGISTRATE AT : MALKAJGIRI
I.A.No. 493 of 2024
In
O.S.No. 769 OF 2021

BETWEEN:-
**Sri. B. SRINIVASULU,** S/o. B. CHANDRAIAH, Aged about 47 years, Occ: Private Employee, H.No. 11-120, BJR Nagar, Malkajgiri, Medchal Malkajgiri District.
...PETITIONER/PLAINTIFF
AND
1) B. CHANDRAIAH, S/o. B. SAYANNA, Aged about 66 years, Occ: Retired Service,
2) B. VENKATESH YADAV, S/o. B. CHANDRAIAH, Aged about 37 years, Occ: Private Employee. Both are residing at H.No.1-1-9/C/5/1, New Mothi Nagar, Mahabub Nagar District.
...RESPONDENT/ DEFENDANTS

Sir / Madam,
Please take notice that the above Plaintiff have filed the above OS for DECLARATION AND PERPETUAL INJUNCTION AND DECLARE THE GIFT SETTLEMENT DEED NO.3845 OF 2007 AS NULL AND VOID AND NOT BIDING ON THE PLAINTIFF against the defendants and the same stand posted on **02-09-2025 (Tuesday)** for appearance, if any one have any kind of objection or claims against the Plaintiffs kindly make it convenient present before the Hon'ble Court at 10.30 am personally or through Advocate, if you fail/s to appear the matter will be decided Exparty.

//By the Order of the Hon'ble Court//

**Smt. R. RANJEETHA**
**Advocate**
O/o.29-391/250, Vajpayee Nagar, Neredmet, Malkajgiri, M.M.Dist.-56
**Cell No.9396579936**


## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సిద్ధమవుతున్న కలెక్టర్ భవన్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 14 ప్రభాతవార్త:** శుక్రవారం ఆగస్టు 15ననాగర్‌కర్నూల్ జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై ఉదయం 9:30 గంటలకు జాతీయ పతాకఆవిష్కరణ చేయనున్నట్లు నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమ వివరములనుజిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వివరిస్తూ ముందుగా ఉదయం 9:15 గంటలకు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పెరేడ్ మైదానానికి చేరుకుంటారని, 9:20 గంటలకు జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్, నాగర్ కర్నూల్ పెరేడ్ మైదానానికి చేరుకుంటారని, స్వాతంత్ర దినోత్సవ వేడుకల ముఖ్యఅతిథి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు 9:25గంటలకు పెరేడ్ మైదానానికి చేరుకుంటారని, 9:30 గంటలకు ముఖ్యఅతిథి గారిచే జాతీయ పతాకావిష్కరణ, జాతీయ గీతాలాపన, రాష్ట్ర అధికారిక గీతాలాపన కార్యక్రమాలు,9:35 గంటలకు పోలీస్ కవాతు, 9:45 గంటలకు ముఖ్యఅతిథి జిల్లా ప్రగతి సందేశము, అనంతరం 10:15 గంటలకు వివిధ పాఠశాలలకు చెందినబాల బాలికలచే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ,10:45గంటలకు ముఖ్యఅతిథిచే స్వాతంత్ర్య సమరయోధులకు సన్మాన కార్యక్రమము, 10:50 గంటలకు వివిధశాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రగతి స్టాల్స్ సందర్శన, 11:30 వందన సమర్పణతో కార్యక్రమం ముగియనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి, దేశభక్తి భావాలను ప్రజల్లో మరింతగా నింపేలా ఈ వేడుకలు జరుగు తాయని కలెక్టర్ తెలిపారు.

## నిర్వాసితుల న్యాయం కోసం పాదయాత్ర

**మక్తల్ టౌన్, ఆగస్టు 14 ప్రభాతవార్త:** మక్తల్ నారాయణ పేట్ కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూ నిర్వాసితులకు న్యాయం జరగాలని భూనిర్వాసులతో కలిసి కాచ్వార్ నుండి మక్తల్ వరకు రైతులతో పాదయాత్ర నిర్వహించారు.భూముల బేసిక్ ధర నిర్ణయించడానికి న్యాయమూర్తి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఒక కమిషన్ ఏర్పాటుచేస్తూ,నిర్ధారించిన బేసిక్ ధరకు2013 భూసేకరణ చట్టాన్ని అమలుపరచాలనీ బలవంతపు భూసేకరణను ఆపి భూ సేకరణకు ముందే భూరికార్డులను సరిదిద్దాలనీ కాచ్వార్ గ్రామంనుండి మక్తల్ తహసిల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర చేశారు.సిపిఐ (ఎం.ఎల్)మాస్‌లైన్ పార్టీ జిల్లా నాయకులు ఎస్ కిరణ్, భగవంతు, సిపియం నాయకులు వెంకట్రామి రెడ్డి, ప్రజా సంఘ నాయకులు చిన్నబాలు, అంజప్ప,శివ,రాఖీ, బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## సంఘీభావం తెలిపితే సంకెళ్లు వేస్తారా..

**జడ్చర్ల ఆగస్టు 14 ప్రభాతవార్త:** దిండ రైతులకి సంఘీభావం తెలిపిన ఆర్‌ఎస్పిని అక్రమంగా అరెస్టు చేయడం ఎంతమాత్రం తగదని స్వేరో నెట్వర్క్ జోనల్ ఇంచార్జి గిద్ద విజయ్ కుమార్ స్వేరో ఆగ్రహం వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా స్వేరో నెట్వర్క్ అధ్యక్షులు లీడర్ శీను ఆధ్వర్యంలో జడ్చర్ల అంబేద్కర్ కళాభవనం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం సిరిపూర్ నియోజక వర్గంలో పోడు భూములకు పట్టాలిస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చి సీఎం రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో పెట్టారనీ గుర్తు చేశారు. ఆ హామీని నెరవేర్చాలని కోరుతూ సిరిపూర్ రైతులు 400 కిలోమీటర్ల పాదయాత్ర చేసి హైదరాబాద్ చేరుకొని రాస్తో రోకో చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మానవతా దృక్పథంతో పోడు భూముల పట్టాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వంతో కొట్లాడుతున్న పేద రైతులపక్షాన నిలబడి సంఘీభావం తెలిపే సందర్భములో అక్రమంగా అరెస్టు చేసి జైలుకు తరలించడం శోచనీయమని అన్నారు. ఆర్‌ఎస్పిని తక్షణమే విడుదల చేయాలని, మంత్రి సీతక్క స్పందించి పోడు పట్టాలు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బొంబాయిమహేష్. శ్రీకాంత్, మహేష్, యాదగిరి ,యశ్వంత్. శీను. కురుమయ్య. తదితరులు పాల్గొన్నారు.



సంఘీభావం తెలుపుతున్న స్వేరోస్ నాయకులు

# వణుకు పుట్టిస్తున్న వానలు


వర్షపు నీటిని పరిశీలిస్తున్న తహసీల్దార్, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు


మన్నెవాగును పరిశీలిస్తున్న అధికారులు


మొల్గర వద్ద ప్రవహిస్తున్న దుందుభి వాగును పరిశీలిస్తున్న డీఎస్పీ పల్లె శ్రీనివాసులు

## వర్షాలకు పొంగి ప్రవహిస్తున్న వాగులు

**కల్వకుర్తి, ఆగస్టు 14 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంతో పాటు మండలంలోని అన్ని రంగాల్లో గత 4 రోజులుగా ఒక మోస్తరు వర్షాలు కురియడంతో బుధవారం రాత్రిభారీ వర్షాలు కురియడంతో వాగులు, వంకలు ప్రొంగి ప్రవహిస్తున్నాయి. కల్వకుర్తి పట్టణంలో కురిసిన భారీ వర్షాలకు విద్యానగర్, బచ్‌పన్ పాఠశాల ఆవరణలో భారీ వర్షపు నీరు నిలువడంతో ప్రజలు, కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలోఇదే పరిస్థితి ఏర్పడుతుందని కాలనీవాసులు పేర్కొంటున్నారు. అధికారులు తాత్కాలిక ఉపశమనంపనులు చేసిచేతులు దులుపుకోవడంతప్పశాశ్వత పరిష్కారం మార్గం చూపించాలని మున్సిపల్‌శాఖ అధికారులను, రాజకీయ నాయకులను కోరుతున్నారు.

**వర్షపు నీరునిలిచిన కాలనీల్లో పర్యటించిన అధికారులు:** కల్వకుర్తిలో కురిసిన భారీ వర్షాలకు పలు కాలనీల్లో వరదపు నీరు నిల్వ ఉండటం, పలు ఇండ్లలకు వర్షపు నీరు చేరడంతో తహశీల్దార్ ఇబ్రాహీం, మున్సిపాలిటి అధికారులు, పోలీసులు తెల్లవారుజామున నీటిని తొలగించడానికి జేసిబిలతో నీటిని తొలగించడానికి ప్రయత్నాలు చేపట్టారు. అదే విధంగా మండలంలోని రఘుపతిపేట దుందుభివాగు వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు వద్ద రాకపోకలను నిలిపి వేసి ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి పరిసర ప్రాంతాల ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సుచనలు చేశారు. గ్రామంలో పాత మట్టి ఇండ్లలో ఉండవద్దని, వ్యవసాయ పొలాల వద్దవిద్యుత్ పరికరాలతో జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రామంలో స్థంబాల వద్ద ట్రాన్స్‌ఫార్మర్ల వద్దకువెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తహశీల్దార్ ఇబ్రాహీం, సిఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి ప్రజలకు సూచనలు సలహాలు పాటించాలని కోరారు.


నీట మునిగిన వరి పంటను పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు

## నీట మునిగిన పంటలు..

**చిన్న చింతకుంట, ఆగస్టు 14 ప్రభాతవార్త:** అల్పపీడనంతో కురుస్తున్న అకాల వర్షాలకు పంటలు నీట మునిగి రైతన్నలు తీవ్రంగా నష్టపోయారు. మండలంలోని నెల్లికొండి, మద్దూరు తదితర గ్రామాలలో గొలుసుకట్టు కాలువలు నీటి ఉధృతి కారణంగా పది రోజుల క్రితం నాటి వేసుకున్న వరి పంట నీట మునిగిపోయింది. లోతట్టు ప్రాంతాల్లో వేసుకున్న పత్తి పంట నీట మునిగి తీవ్రంగా పత్తి, రైతులు నష్టపోయారు. నెల్లికొండి, సీతారాంపేట గ్రామాల మధ్య మన్నెవాగు కు వరద నీరు పోటెత్తడంతో సమీప పొలాలలో వేసిన వరి పంట నీట మునిగింది .ముందు జాగ్రత్తగా ఎవరు కూడా మన్నెవాగులోకి వెళ్లకుండా జాగ్రత్త పడాలని తహసిల్దార్ ఎల్లన్న ఇరు గ్రామాల ప్రజలకు సూచించారు. ఎప్పటికప్పుడు గ్రామస్థాయి అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో గల ప్రధాన రహదారి అనుకుని మన్నెవాగు ఉధృతంగా ప్రవహించడంతో స్థానిక ఎస్సై రామ్ లాల్ నాయక్, విద్యుత్ ఏఈ సురేందర్ లు పర్యవేక్షించారు. వడ్డేమాన్ సమీపంలోని హై స్కూల్ దగ్గర్లో గల వంతెన పైనుంచి వరద నీరు ప్రవహిస్తుండడంతో ఎవ్వరు కూడా దాటే ప్రయత్నం చేయరాదని ప్రమాద హెచ్చరికను జారీ చేశారు .మద్దూర్ గ్రామ సమీపంలో గొలుసుకట్టు కాలువ నుంచి వెళ్లే పిల్ల కాలువ వరదనీరుతో నిండుగా ప్రవహించడంతో సమీపంలోని 10 నుంచి 15 ఎకరాలలో వేసిన వరి పంట వరద నీరు ముంచేస్తుంది. ఐదు ఎకరాల్లో వేసిన పామాయిల్ పంట కూడా వరద నీటితో నిండిపోయింది. తహసిల్దార్ ఎల్లన్న తోపాటుఆర్‌ఐలు తిరుపతయ్య, అమీర్ మునిగిపోయిన పంటలను పరిశీలించారు. వర్షాలతో గ్రామాలలో ఎక్కడికక్కడ చెత్త తోపాటు పిచ్చి మొక్కలు పెరగడంతో పరిసరాలు కంపు కొడుతున్నాయి. అకాల వర్షాల కారణంగా నీట మునిగినపంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని రైతన్నలు కోరుతున్నారు. ఇప్పటివరకు మండలంలో 73.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని అధికారులు తెలిపారు.

**ఆత్మకూర్ ఆగస్టు14, ప్రభాతవార్త:** గడచిన రెండు రోజులగా కురుస్తున్న భారీ వర్షాలకు ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు తీవ్రంగా నష్టపోయామని తమను ప్రభుత్వ ఆదుకునేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని మండలంలోని ఖానాపూర్ మూలమల్ల గ్రామాలకు చెందిన పలు రైతులు అధికారులను వేడుకుంటున్నారు. మూలమల్ల మరియు ఖానాపూర్ గ్రామాల్లో గత 15 రోజుల క్రితం వరి నాట్లు వేసుకున్న రైతులు రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వరి నాట్లు పూర్తిగా నీట మునిగిపోవడంతో తాము దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నామని గత రెండు రోజుల క్రితమే యూరియా కొనుగోలు చేసి వరి నాట్లకు వేసుకున్న సందర్భంలో వారి పేరు ఏపిగా పెరుగుతుందని ఆశించిన తమకు ప్రకృతి వైపరీత్యాల మూలంగా తీవ్రంగా నష్టపోయామని ప్రభుత్వం ఎకరాకు నష్టపరిహారం చెల్లించి తమని ఆదుకోవాలని లేనిపక్షంలో తమ కుటుంబాలు వీధిన పడే అవకాశం ఉంటుందని రైతులు ఆవేదనతో ప్రభాతవార్తకు వివరించారు. ఇప్పటికే అప్పుల ఊబిలో కూరుకుపోయిన తమకు భారీ వర్షాల మూలంగా వరి నాట్లు పూర్తిగా నీట మునిగిపోవడంతో కనీసం పెట్టుబడి కూడా రాని పరిస్థితులు నెలకొన్నాయని ఈ విషయాన్ని మక్తల్ నియోజకవర్గం ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి మరియు వనపర్తి జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి రైతులను ఆదుకునేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని విలేకరులతో వాపోయారు.

**ఖిల్లాఘనపురం ఆగస్టు14, ప్రభాతవార్త:** బుధవారం కురిసిన భారీ వర్షాలకు. మండలంలో వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో వరి పొలాలు కొట్టుకుపోతున్నాయి, పలు వ్యవసాయ భూములు కోతకు గురయినాయి. మిల్క్ నియాన్‌పల్లి గ్రామ శివారులో ఘనపసముద్రం చెరువుకు నీటిని మళ్లించే తత్వను గతంలో కొందరు తమ పొలాలు చెరువులో నీటి ముంపుకు గురవుతున్నాయని తప్పను జెసిబిల సహాయంతో తొలగించారు. వర్షపు నీటికి తోడు కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కెనాల్ నీరు తోడు కావడంతో పిల్లి వాగు ఇరుపక్కలు ఉన్న భూములు కోతకు గురవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ అధికారులతో పాటు నీటిపారుదల శాఖ అధికారులకు చెప్పిన ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు కల్పించుకుని వెంటనే కత్వను నిర్మించాలని కోరుతున్నారు.


ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలిస్తున్న జిల్లా కలెక్టర్

## నీటి ప్రవాహం ఉంటే రోడ్డు దాటే ప్రయత్నం చేయవద్దు : జిల్లా కలెక్టర్

**వనపర్తి, ఆగస్టు 14 ప్రభాతవార్త:** ఉధృతంగా ప్రవహిస్తున్న రోడ్డు నుండి పాదచారులు, వాహనాలు దాటే ప్రయత్నం చేయవద్దని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. జిల్లాలో భారీ వర్షాల వల్ల చెరువులు, వాగులు పొంగి పొర్లుతున్న నేపథ్యంలో కలెక్టర్ గురువారం వనపర్తి మండలం అంకూర్ గ్రామం వద్ద రోడ్డుపై నుంచి ప్రవహిస్తున్న వాగు ఉధృతిని స్వయంగా పరిశీలించారు. బుద్ధారం కుడి కాలువ పొంగి పొర్లడంతో ఇరిగేషన్ శాఖ అధికారులు జంగమయ్య పల్లి, బలిజ పల్లి చెరువుల ద్వారా నీటి అలుగు పారి అంకురు వద్ద ఘనపూర్ వనపర్తి రోడ్డుకు అడ్డంగా నీటి ప్రవాహం కొనసాగుతుంది. ఉధృతంగా పారుతున్న నీటిని పరిశీలించిన కలెక్టర్ రెండు వైపుల పోలీస్ సిబ్బంది నిలబడాలని, పాదచారులు కానీ, వాహనదారులు కానీ రోడ్డు దాటకుండా రోడ్డు మూసివేసి కాపలా కాయాలని ఆదేశించారు. రోడ్డు పై నుండి ప్రవాహం తగ్గే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ డిఈని ఆదేశించారు. జిల్లాలోఎక్కడైనా కాజ్‌వేల ద్వారా, రోడ్డు పై నుంచి నీటి ప్రవాహం ఉంటే ప్రజలు రోడ్డు దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, ఇరిగేషన్ శాఖ డిఈ ఇతర సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

## దుందుభి వాగులో ఇరుక్కున్న పశువులు


దుందుభి వాగులో ఇరుక్కున్న పశువులు


మహిళను వరద నీటి నుండి బయటికి పంపుతున్న దృశ్యం

**రాజాపూర్, ఆగస్టు 14 ప్రభాతవార్త :** గత కొన్ని రోజులుగా కురుస్తున్న అతి భారీ వర్షాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు సహాయక చర్యల్లో నిమగ్నమైన రాజాపూర్ ఎస్ఐ శివానంద్ గౌడ్ పనితీరు భేష్ అని జిల్లా అదనపు ఎస్పీరత్నం అన్నారు. గురువారం రాజాపూర్ మండలం ఇదిగానిపల్లి గ్రామ శివారులో గ దుందుభి వాగులో ఇరుక్కుపోయిన పశువులను ఎన్డీఆర్ఎఫ్ సభ్యుల బృందంచే ఎస్ఐ శివానంద్ గౌడ్ పశువులను బయటకి తీసేందుకు కృషి చేశారన్నారు. అలాగే ముదిరెడ్డిపల్లి గ్రామంలో రైల్వే అండర్ బ్రిడ్జి కింద భారీగా నిలిచిన వర్షపు నీరు నిలవకుండా సహాయక చర్యల్లో పాల్గొనడం పట్ల జిల్లా అదనపు ఎస్పీ రత్నం, ఎస్ఐ శివానంద్ గౌడ్‌ను అభినందించారు. ఎస్ఐ శివానంద్ తోపాటు అదనపు ఎస్పీ రత్నం సలహాలు సూచనలు ఇచ్చి జెసిబి ద్వారా రైల్వే బ్రిడ్జి క్రింద నిలిచిన వర్షపు నీరును బయటికి పంపించే ప్రయత్నం చేశారు. అటుగా వెళుతున్న ప్రయాణికులు, గ్రామస్తులు పోలీసుల పనితీరు పట్ల హర్షం వ్యక్తం చేశారు.

**ముదిరెడ్డిపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి క్రింద భారీగా చేరిన వర్షపు నీరు:** వరద నీటిని క్లియర్ చేసేందుకు ప్రయత్నిస్తున్న రాజాపూర్ ఎస్ఐ శివానంద్ గౌడ్… ప్రజలు రైతులు వాహనదారులు ఈ వరదల కారణంగా పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ శివానంద గౌడ్ ప్రజలకు సూచిస్తున్నారు. అవసరమైతే తప్పబయటకి వెళ్లొద్దని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## దుందుభి వాగును పరిశీలించిన డిఎస్పీ పల్లె శ్రీనివాసులు

**ఉప్పునుంతల, ఆగస్టు 14 ప్రభాతవార్త:** వరుసగా కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అచ్చంపేట డివిజన్ పోలీస్ అధికారి పల్లె శ్రీనివాసులు సూచించారు. గురువారం మండలంలోని మొల్గర వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న దుందుభి వాగును డీఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, దుందుభి వాగు నుంచి రాకపోకలు చేయకూడదని ప్రజలకు, అధికారులు సూచించారు. అదేవిధంగా మామిళ్ళపల్లి నుంచి దాసర్ల పల్లి వెళ్లే మార్గంలో చీకటి వాగు వద్ద భద్రత ఏర్పాటు చేశారు. అక్కడ వాగును పరిశీలించి ఈ మార్గం గుండా రాకపోకలు తాత్కాలికంగా నిలిపివేయాలని పోలీసులకు సూచించారు. అదేవిధంగా మండలంలో ప్రవహిస్తున్న దుందుభి వాగు వద్ద భారీ కేట్లు ఏర్పాటు చేసి నిత్యం పోలీస్‌శాఖ, రెవెన్యూ అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బందితో నిఘా ఏర్పాటు చేయాలని ఎస్సై వెంకట్ రెడ్డి, తహసీల్దార్ ప్రమీలకు డీఎస్పీ సూచించారు. మామిళ్ళపల్లి నుంచి దాసర్లపల్లికి వెళ్లే ప్రయాణికులు రాకపోకలు తాత్కాలికంగా రద్దు చేసుకోవాలని ఆయన సూచించారు. దుందుభి వాగును పరిశీలించిన వారిలో అచ్చంపేట డివిజన్ పోలీస్ అధికారి పల్లె శ్రీనివాసులు, అచ్చంపేట సీఐ నాగరాజు, తహసీల్దార్ ప్రమీల, ఎస్సై వెంకట్‌రెడ్డి, మామిళ్ళపల్లి దేవస్థాన కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, పోలీసు, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.


జడ్చర్లలో వరద నీటిలో పట్టుకున్న చేప


పిల్లి వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో కోతకు గురైన పంట పొలాలు

## దౌతికుంటను పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎస్సై



**లింగాల, ఆగస్టు 14 ప్రభాతవార్త:** గత వారం రోజుల క్రితం కురుస్తున్న వర్షాలకు లింగాల మండలంలోని రాంపూర్ గ్రామంలోని దౌతికుంట తెగిపోయింది. గురువారం తహసీల్దార్ పాండు నాయక్, ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్, ఆర్ఐ అనిల్ వెళ్లి పరిశీలించారు.


మామిళ్ళపల్లి, దాసర్లపల్లి గ్రామాల రాకపోకలు తాత్కాలికంగా నిలిపివేత


అలుగు పారుతున్న భూత్పూర్ మొగుళ్ల చెరువు

## సహాయక చర్యలపై సమీక్ష

**వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్.పి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 14 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లాలో బుధవారం రాత్రి కురిసిన వర్షం కారణంగా ప్రభావితమైన వరద ప్రభావిత ప్రాంతాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి.డి.జానకి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ గురువారం పరిశీలించారు. భారీ వర్షం కారణంగా మినీ ట్యాంక్ బండ్ అలుగు పారి జడ్చర్ల ఫ్లై ఓవర్ సర్వీస్ రోడ్డుపైకి వరద నీరు వచ్చిన ప్రాంతాన్ని, భూత్పూర్ మండలం శేరిపల్లి వద్ద నేషనల్ హైవే పై కోమటి కుంట చెరువు వర్షం నీటికి అలుగుపారి రోడ్డుపైకి ప్రవహించిన ప్రాంతాలను సందర్శించారు. అక్కడ అధికారులతో పరిస్థితిని సమీక్షించి వరద నీరు తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని నేషనల్ హైవే, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అమర్ రాజా కంపెనీకి వెళ్ళే తెగిన రోడ్డును పరిశీలించారు. రోడ్డుకు తక్షణం మరమ్మతు చేపట్టి దారి క్లియర్ చేయాలని టి.జీ.ఐఐసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మూసాపేట్‌మండలంలో పోల్కంపల్లి గ్రామంనుకలెక్టర్ సందర్శించారు. పోల్కంపల్లి వాగులో చిక్కుకున్న గొర్రెల కాపరులు, గొర్రెలను రక్షించే సహాయ చర్యలు పర్యవేక్షించారు. మూసాపేట మండలం పోల్కంపల్లి గ్రామ పరిధిలోని కప్పెట వాగు, పెద్దమ్మ వాగు మధ్యలో ఉన్న ఎత్తైన ప్రదేశం బుధవారం రాత్రి 9 మంది గొర్రెల కాపరులు తమ 800 గొర్రెలతో చిక్కుకుపోయారు. ఈ విషయం గమనించిన గ్రామస్థులు తక్షణమే మూసాపేట పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించగా, వెంటనే స్పందించిన ఎస్సై సంబంధిత ఫైర్‌శాఖ అధికారులకు, ఎస్‌డిఆర్ఎఫ్ రెవెన్యూ శాఖ సిబ్బంది, రెండు పడవల సహాయంతో రక్షణ చర్యలు చేపట్టారు. అత్యంతజాగ్రత్తగా, సమన్వయంతో నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా 9మంది గొర్రెల కాపరులు, 800గొర్రెలను సురక్షితంగారక్షించారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ డి జానకిలు ఈ రక్షణ చర్య ల్లో పాల్గొన్న పోలీసు శాఖ, ఫైర్ శాఖ అధికారులు, ఎస్‌డిఆర్ఎఫ్ బృందం, రెవెన్యూశాఖ సిబ్బంది, టిజిఎఫ్‌డి సిబ్బందిని హృదయ పూర్వకంగా అభినందించారు. పరిస్థితుల్లో సమయస్ఫూర్తి, సమన్వయం, ధైర్యంతో పనిచేసి ప్రాణాలను కాపాడటం జిల్లాకు గర్వకారణమని తెలిపారు.

## అంగరంగా వైభవంగా అమ్మవారి ఉత్సవాలు



**వంగూరు, ఆగస్టు 14 ప్రభాతవార్త:** తల్లి బైలెల్లినాదో… అమ్మ బైలెల్లినాదో అంటూ శ్రీ గెల్వలాంబ మాత అమ్మవారి భక్తులు బోనాలు, గండ దీపాలు తలపై మోసుకుంటూ గ్రామంలోని పురవీధుల గుండా బ్యాండ్ మేళాలతో ఊరేగింపుగా వచ్చిన వారికి ఆలయ చైర్మన్ నకినమోని శేఖర్ ముదిరాజ్ స్వాగతం పలికారు. అమ్మవారికి నైవేద్యాలను సమర్పించారు. 2వ రోజు వంగూరు, వెలుమలపల్లి, ఉల్లంపల్లి, మాచినోనిపల్లి, వెంకటాపూర్ గ్రామాలకు చెందిన మహిళలు వివిధ అలంకరణలతో బోనాలను తయారు చేసి అమ్మవారి ఆలయం చుట్టు తిరుగుతూ, పోతరాజుల విన్యాసాలతో కన్నుల విందుగా పండుగ ఉత్సవాలను నిర్వహించారు. అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, సీబీఎం ట్రస్ట్ పర్సన్, మాజీ జెడ్పీటీసీ డాక్టర్ అనురాధలు వేర్వురుగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా సీబీఎం ట్రస్ట్ పర్సన్, మాజీ జెడ్పీటీసీ డాక్టర్ అనురాధ కూడా ప్రత్యేక బోనం తీసుకొని వచ్చారు. వంగూరు మండల కేంద్రానికి చెందిన పద్మశాలీ, రెడ్డి, బోయ, గౌడ కులస్థులు, యాదవుల వారి ఆధ్వర్యంలో తీసిన బోనాల ముందు హిజ్రాలు బోనాలు ఎత్తుకొని పలువురిని కనువిందు చేసేలా నృత్యాలు చేశారు. భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్ఐ మహేష్‌ల ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.

## అతలాకుతలం..అస్తవ్యస్థం

(మొదటి పేజీ తరువాయి)

కంపెనీ మిని బస్సు వరద ప్రవాహంలో కొంతదూరం కొట్టుకుపోయింది. విషయం తెల్సుకున్న ఎమ్మెల్యే జీఎంఆర్, జోగులాంబ జోన్-7 డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ ఐపీఎస్ పాటు జిల్లా ఎస్పీ ఐపీఎస్ జానకి, డీఎస్పీ వెంకటేశ్వర్లు తమ పోలీసు బలగాలతో హుటాహుటినసంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఇక భారీ వర్షానికి భూత్పూర్‌కు సమీపంలోని శేరుపల్లి(బి) వద్ద వర్షం జాతీయ రహదారిపై మూడడుగుల నిలిచి రాకపోకలకు తీవ్ర అంతరాయం కల్గింది. ఇందులో ఓ లారీ కొట్టుకుపోయింది. భూత్పూర్‌పరిధిలోని ఊరచెర్వు, కతాల్‌ఖాన్ చెర్వు ,మొగుళ్ల చెర్వు నిండు కుండల్లాదర్శనమిస్తున్నాయి. పోతులమడుగు- గోపన్నపల్లె వాగు పొంగి పొర్లుతోంది. కొత్తమొల్గరకు సమీపంలోని మద్దిగట్ల చెర్వు నిండిఅలుగు పారుతోంది. భూత్పూర్‌కు సమీపం లోని ఊరచెర్వు అలుగు పారుతుండడంతో జనంనీటి ప్రవాహాన్ని తిలకించేందుకు తండోపతండాలుగా తరలివెళ్తున్నారు. కతాల్‌ఖాన చెర్వు, మొగుళ్లచెర్వులు అలుగులుపారుతుండడంతో పెంచిన, ఏపుగా పెరిగిన ఒక్కొక్కటి రెండు నుంచి నాలుగైదు కిలోగ్రాముల బరువున్న చేపలు అలుగుల ద్వారా కిందకు వెళ్తుండడంతో జనం చేపలు పట్టుకునడంలో నిండానిమగ్నమయ్యారు. భూత్పూర్ జాతీయ రహదారి నుంచి నాగర్‌కర్నూల్‌శ్రీశైలం రహదారికి వరదనీరు బ్రిడ్జిలపైనుంచి పారుతుండడంతో కొంత అంతరాయం ఏర్పడింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎక్కడా ప్రాణనష్టం జరగకుండాచూడాలని, వరదల్లో చిక్కుకున్న మనుష్యులు, పశువుల్ని తక్షణం కాపాడాలని డీఐజీ చౌహాన్ ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు.


శేరుపల్లి వద్ద హైపై స్తంభించిన వాహనాలు



వరదలో బోల్తాపడిన లారీ , వాగులో కొట్టుకుపోతున్న అమర్‌రాజా కంపెనీ మినీ బస్సు





## వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

◆ జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్


వరదను పరిశీలిస్తున్న ఎస్పీ

**ధన్వాడ, ఆగస్టు 14 ప్రభాతవార్త:** రెండు మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల వల్ల నారాయణపేట జిల్లాలో పలు చెరువులు, కుంటలు, వాగులు నిండిపోవడంతో అలుగులు పారుతున్నాయి. గురువారం ఉదయం ప్రజల భద్రత పరిస్థితులను జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ స్వయంగా ధన్వాడ మండలంలోని పాత పల్లి వాగుపా రుతున్న సందర్భంగా పరిశీలించి అక్కడ ప్రజలతో స్వయంగా మాట్లాడి భద్రతా పరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. రానున్న 24 గంటలు భారీ వర్షాలు ఉన్నందున వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో మున్సిపల్, గ్రామపంచాయతీ అధికారులు, పోలీస్ సిబ్బంది తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి అత్యవసరమైతే బయటికిరావాలని లేకుంటే ఇంట్లోనేఉండాలని ఎస్పీకోరారు. జిల్లావ్యాప్తంగా పలు చెరువులు అలుగు పారుతున్న సందర్భంగా ప్రజలు, పిల్లలు ఎవరు వెళ్లకుండా పోలీస్‌బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఆలుగు పారుతున్న దగ్గర ప్రజలకు పోవడానికి వీలు లేకుండా బారికేడ్స్, వాహనాలను అడ్డుగా ఉంచి బందోబస్తు నిర్వహిం చడం జరుగుతుందని ఎస్పీ తెలి పారు. జిల్లా పరిధిలో ప్రజలు అత్యవసర పరిస్థి తుల్లో ఉన్నప్పుడు డయల్ 100 కి లేదా 24/7పోలీస్ కంట్రోల్ రూమ్8712670399 సమాచారం ఇవ్వాలనిఎస్పీ తెలిపారు.

## కల్వర్టులను పరిశీలించిన తహసీల్దార్

**వెల్దండ, ఆగస్టు 14 ప్రభాతవార్త:** వాతావరణ శాఖ సూచన మేరకు రాబోయే రెండు రోజుల పాటు భారీ వర్షాల దృష్ట్యా మండల ప్రజల అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ కార్తీక్ కుమార్ అన్నారు. మండలంలోని గానుగట్టుతండా వద్ద ఉన్న బ్రిడ్జిని గురువారం తహసిల్దార్ కార్తీక్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులు, కల్వర్టులు, బ్రిడ్జిల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రమాదకరంగా ఉన్న ఇండ్లలో ఎట్టి పరిస్థితులలో ఉండకూడదని సురక్షిత ప్రాంతంలో ఉండాలని ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తున్నామని అన్నారు. తహసీల్దార్ వెంట ఆర్ఐ శంకర్ ఉన్నారు.

## చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడమే లక్ష్యం

**-తెగిన కేఎల్ఐ కాల్వ పనులను పునఃపరిశీలించిన ఎమ్మెల్యే కసిరెడ్డి**



**వెల్దండ, ఆగస్టు 14 ప్రభాతవార్త:** కేఎల్ఐ డీ-82 ద్వారా చివరి ఆయకట్టు అయిన రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం వరకు సాగు నీరు అందించి నియోజకవర్గ రైతాంగ సంక్షేమమే తన లక్ష్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. వెల్దండ మండలంలోని లచ్చపురం వద్ద శనివారం రాత్రి తెగిన కేఎల్ఐ కాలువను మరోసారి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పునఃపరిశీలించి జరుగుతున్న కాలువ పనులను ఇరిగేషన్ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేఎల్ఐ ద్వారా 30వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, మరో 30 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని, నిత్యం కాలువలపై నీగు ఉండాలని, ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. కృష్ణా నీటిని కాలువల ద్వారా మన పంట పొలాలకు మళ్ళించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డితో పాటు ఇరిగేషన్ శాఖఅధికారులు కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఉన్నారు.

## ఉరి వేసుకుని విద్యార్థి మృతి

**వెల్దండ, ఆగస్టు 14 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రానికి చెందిన కొండేటి శివకుమార్ 17 సం။లు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. ఇటీవలే బీటెక్ సీటు వచ్చిందని స్నేహితులు తెలిపారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని, మృతుని తల్లి భారతమ్మతో పాటు కుటుంబాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి పరామర్శించి సానుభూతి తెలియజేశారు. వారిలో వెల్దండ గ్రామం మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, సింగిల్ విండోడైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : మాజీ ఎమ్మెల్యే

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 14 ప్రభాతవార్త:** రెండు రోజులగా జిల్లా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యుత్‌తీగలు, వాగులు, నదుల దగ్గరికి వెళ్లరాదు అని వారు విజ్ఞప్తి చేశారు. అవసరమైతే తప్ప బయటకు వెళ్లకుండా ఉండాలని, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలు వృద్ధులు ఇంటి బయటకు వెళ్లకుండా చూసుకోవాలని కోరారు. విద్యుత్ తీగలు తెగిపోయిన ప్రాంతాలకు దరిచేరరాదని, చెరువులు, వాగులు, నదుల దగ్గరికి వెళ్లరాదని వర్షాలకారణంగా ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఏర్ప డినా వెంటనే స్థానిక అధికారులకుసమాచారం ఇవ్వాలని, ప్రజలభద్రత కోసం ప్రభుత్వ యంత్రాంగం నిరంతరంకృషి చేస్తోందని మాజీ ఎమ్మెల్యే ప్రజలకు సూచనలు చేశారు.

## వరద పరిస్థితిని పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

**ధన్వాడ, ఆగస్టు 14 ప్రభాతవార్త:** ధన్వాడ మండలం కంసానిపల్లి నుండి ఎంనోనిపల్లి పాతపల్లి వాగులను ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రజలు ఎలాంటి భయాలకు గురికాకుండా ధైర్యంగా ఉండాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆగస్టు 17వరకు ఎక్కువగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వర్షాల వల్ల భారీగా ఉప్పొంగుతున్న వాగును అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రాంచందర్ ఎంపీడీవో తహసిల్దార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన వ్యక్తి రిమాండ్

**మద్దూర్, ఆగస్టు 14 ప్రభాతవార్త:** పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన ఓ వ్యక్తిని రిమాండ్ చేసిన సంఘటన మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ గ్రామంలో చోటుచేసుకుంది. ఆ గ్రామానికి చెందిన యువతి 21 దొరేపల్లి గ్రామానికి చెందిన వెంకటయ్య 27 ప్రేమిస్తున్నానని వెంటపడి మోసం చేయడంతో యువతి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం వలన కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. కేసులో వెంకటయ్యను మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు.